## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :113 | ఆదివారం, నవంబర్ 24, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# బీజేపీ మహా విజయం

**మహారాష్ట్రలో మహాయుతి కూటమి హవా.. 288 స్థానాలకు ఏకంగా 233 కైవసం**

**49 సీట్లతో కుదేలైన ఎంవీఏ కూటమి. జార్ఖండ్‌ను నిలుపుకున్న ఇండియా కూటమి**

**56 అసెంబ్లీ స్థానాలతో ఘనవిజయం .. బీజేపీని మట్టి కరిపించిన హేమంత్**



**మహారాష్ట్రపై కాషాయజెండా నిండుగా రెపరెపలాడింది. హొరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోరులో బీజేపీ సారథ్యంలోని మహాయుతి ఘనవిజయం సాధించింది. ఏకంగా నాలుగింట మూడొంతుల సీట్లు ఒడిసిపట్టింది! అధికార కూటమి దెబ్బకు కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి కకావికలమైంది. ప్రధాన ప్రతిపక్ష హోదాకు కావాల్సిన 29 స్థానాలు విపక్షాల్లో ఏ పార్టీకీ దక్కకపోవడం విశేషం. అయితే, మహారాష్ట్రలో తలబొప్పి కట్టిన విపక్ష ఇండియా కూటమికి జార?ండ్ ఫలితాలు ఊరటనిచ్చాయి. జేఎంఎం సారథ్యంలోని ఇండియా కూటమి హోరాహోరీ పోరులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని నిలువరించి అధికారాన్ని నిలబెట్టుకుంది.**

ముంబై/రాంచీ: మహారాష్ట్రపై కాషాయజెండా నిండుగా రెపరెపలాడింది. హొరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోరులో బీజేపీ సారథ్యంలోని మహాయుతి ఘనవిజయం సాధించింది. ఏకంగా నాలుగింట మూడొంతుల సీట్లు ఒడిసిపట్టింది! శనివారం వెల్లడైన ఫలితాల్లో 288 స్థానాలకు గాను ఏకంగా 233 సీట్లను కైవసం చేసుకుని దుమ్ము రేపింది. అధికార కూటమి దెబ్బకు కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి కకావికలైంది. కేవలం 49 సీట్లకు పరిమితమై ఘోర పరాజయం చవిచూసింది. ఉదయం ఓట్ల లెక్కింపు మొదలైనప్పటి నుంచీ ఆద్యంతం బీజేపీ కూటమి జోరే కొనసాగింది. రౌండు రౌండుకూ ఆధిక్యాన్ని పెంచుకుంటూ మధ్యాహ్నానికల్లా మెజారిటీ మార్కు 145ను, ఆ తర్వాత చూస్తుండగానే 200 స్థానాలనూ దాటేసింది. చివరికి 233 స్థానాలు సొంతం చేసుకుంది. ఇటీవలి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో అందరి అంచనాలనూ తలకిందులు చేస్తూ హ్యాట్రిక్ కొట్టిన బీజేపీ తాజాగా మహారాష్ట్రలోనూ దక్కిన అఖండ విజయంతో అంతులేని సంబరాల్లో మునిగిపోయింది. ఆ పార్టీ 149 సీట్లలో పోటీ చేయగా ఏకంగా 132 చోట్ల విజయం సాధించడం విశేషం! మహారాష్ట్రలో ఆ పార్టీకి ఇన్ని అసెంబ్లీ సీట్లు రావడం ఇదే తొలిసారి. బీజేపీ భాగస్వాములైన సీఎం ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 57, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకున్నాయి. మహాయుతి అభ్యర్థుల్లో ఏకంగా 15 మంది లక్షకు పైగా మెజారిటీ సాధించడం విశేషం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ముంగిట ఈ ఫలితాలు బీజేపీకి ఎనలేని ఉత్సాహాన్ని అందించాయి. మరోవైపు 101 సీట్లలో బరిలో దిగిన ఎంవీఏ కూటమి సారథి కాంగ్రెస్ కేవలం 16 సీట్లే నెగ్గింది. పీసీసీ చీఫ్ నానా పటోలే అతి కష్టమ్మీద గట్టెక్కగా పృథ్వీరాజ్ చవాన్, బాలాసాహెబ్ థోరట్ వంటి దిగ్గజాలు ఓటమి చవిచూశారు. ఎంవీఏ భాగస్వాముల్లో 95 స్థానాల్లో పోటీ చేసిన ఉద్ధవ్ ఠాక్రే శివసేన 20, 86 చోట్ల బరిలో దిగిన రాజకీయ కురువృద్ధుడు శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కేవలం 10 చోట్ల విజయం సాధించాయి. ఈ ఫలితాలు ఉద్ధవ్ రాజకీయ భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చడమే గాక శరద్ పవార్‌కు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి తెర దించాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధాన ప్రతిపక్ష హోదాకు కావాల్సిన 29 స్థానాలు విపక్షాల్లో ఏ పార్టీకీ

(మిగతా 2వ పేజీలో)



## చిన్న వెంకన్న ఆలయంలో

# ఈ దోపిడీని ప్రశ్నించే వారే లేరా?

**జనసముద్రం న్యూస్**

**ఏలూరు జిల్లా ప్రతినిధి నవంబర్ 23,ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు, భక్తులు స్వామి వారి సన్నిధిలో వివాహాలు జరుపుకొనుటకు కళ్యాణ మండపాలు బుక్ చేసుకుంటారు, ఆలయం అధికారులు భక్తులపై నిలువు దోపిడీ చేస్తూ ఉంటారు అని ఆరోపణలు


సి ఆర్ ఓ ఆఫీస్ సిబ్బందిపై జులై 10 వ తారీకు జన సముద్రం పత్రికలో ఒక కథనం వచ్చింది, దీనికి సంబంధించిన అధికారులు డ్యూటీలు మార్పులు చేశారు

కానీ కళ్యాణ మండపం వేలంపాట వేయకుండా కాలయాపన చేస్తున్న ఓ అధికారి ఈ మండపాలుపై ఏ అధికారికి ఎంత వాటా వెళ్తుంది, పూర్తి వివరాల్లోకెళ్తే స్వామివారి సన్నిధిలో పెళ్లి చేసుకునే వారికి... (స్వామివారి కల్యాణ మండపాలు తక్కువ రేటు వి చూపించి అవే ఎక్కువ రేటుకు భక్తులకు చెప్పి.. అదే రేటులో ప్రైవేట్ కళ్యాణం మండపాలు చూపించి స్వామివారి ఆదాయానికి గండి కొడుతున్నారు ) ఎక్కువ రేట్లు చెప్పి ప్రైవేట్ కళ్యాణ మండపాలు కూడా వెళ్తున్నాయని కొన్ని ఆరోపణలు స్వామివారి వచ్చే ఆదాయాన్ని మొత్తం ఓ అధికారి పరిరక్షణలో ఉందని భక్తులు ఆరోపిస్తున్నారు,

పెళ్లి మండపాలు వేలం పాట ఎందుకు పెట్టట్లేదు సుమారుగా స్వామి వారి ఆదాయం 40 నుంచి 70 లక్షల వరకు వేలంపాట జరిగింది, దీని అధికారులు ఎందుకు పక్కన పెట్టారు, అసలు స్వామివారి ఆదాయాన్ని అధికారులు కాపాడవలసిన వారి ఈ కళ్యాణ కుమ్మక్కయ్యారా అనేది వేచి చూడాలా ఏ అధికారికి ఎంత వాటా ఏళ్తుంది , అని భక్తులు ప్రశ్నిస్తున్నారు,

అసలు విషయంలిఈ దేవాలయంలో కొన్ని విషయాలు చైర్మన్ కి తెలియకుండా... అంటే దేవస్థానములో ఏళ్ల తరబడి కొంతమంది ఉద్యోగులు చైర్మన్ నీకు అంతా మేమే అని చెప్పి ఆయన దగ్గర పని చేసే కొంతమంది సిబ్బంది దేవాలయంలో ఆదాయం వచ్చే

(మిగతా 2వ పేజీలో)



# మహారాష్ట్ర ప్రగతి పథాన్ని ఎన్నుకుంది

**మహాయుతి విజయంపై పవన్ హర్షం**

**ఏపీ డిప్యూటీ సీఎం ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో అభ్యర్థుల విజయం**



# రేవంత్ ప్రచారం పనిచేయలేదు

**కాంగ్రెస్ అబద్ధాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదు: కిషన్‌రెడ్డి**



## కొడంగల్‌లో ఫార్మాసిటీ కాదు..

# పారిశ్రామిక కారిడార్

- నా ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడతా..?
- వామపక్ష పార్టీల నాయకులతో సీఎం రేవంత్
- డిసెంబరు 1 – 9 వరకు ఏడాది సంబరాలు
- 4న పెద్దపల్లిలో నిరుద్యోగ యువతతో భారీ సభ
- పలువురికి ఉద్యోగ నియామక పత్రాల అందజేత
- 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
- 30న పాలమూరులో రైతుల అవగాహన సదస్సు
- హైదరాబాద్‌కు 20 టీఎంసీల గోదావరి జలాలు
- 1న టెండర్లకు వెళ్లాలి.. అధికారులతో భేటీల్లో సీఎం
- రాష్ట్రంలో 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వెల్లడించిన అధికారులు


హైదరాబాద్, నవంబరు 23 : కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టతనిచ్చారు. అక్కడ ఏర్పాటు చేసే ది పారిశ్రామిక కారిడారేనని, ఫార్మా సిటీ కాదని తేల్చిచెప్పారు. కాలుష్య రహిత పరిశ్రమలనే ఏర్పాటు చేస్తా మన్నారు. కొడంగల్ ఎమ్మెల్యేగా ని యోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, అక్కడి యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని తెలిపారు. "నా సొంత నియోజకవర్గ ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడ తాను?" అని ప్రశ్నించారు. శనివారం సచివాలయంలో తనను కలిసిన వామపక్ష పార్టీల నేతలతో

(మిగతా 2వ పేజీలో)

# వైసీపీ హయాంలో విచ్చలవిడిగా భూ కబ్జాలు

**జగన్ పార్టీలో లెక్కకు మించి భూ రాబందులు**

**కబ్జాదారుల దుర్మార్గాలను అడ్డుకోవడానికే కొత్త చట్టం: టీడీపీ**



అమరావతి, నవంబరు 23 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా తెచ్చిన చట్టం వల్ల భూములు కబ్జా చేసేవారికి కఠిన శిక్షలు పడతాయని తెలుగుదేశం పార్టీ పేర్కొంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన భూ కబ్జాదారుల దుర్మార్గాలను అడ్డుకోవడానికే కొత్త చట్టం వచ్చిందని ఆ పార్టీ వ్యాఖ్యానించింది. శనివారం ఇక్కడ ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య విలేకరులతో మాట్లాడారు. "కొత్తగా తెచ్చిన భూ దురాక్రమణ నిరోధక చట్టం ప్రకారం భూములు కబ్జా చేస్తే పది నుంచి 14 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు భారీ జరిమానాలు పడతాయి. అధికారులు ఎవరైనా దీనికి సహకరిస్తే వారి ఆస్తులు స్వాధీనం చేసుకోవడంతోపాటు ఏడేళ్ల వరకూ జైలు శిక్ష పడుతుంది. పేదలు, సామాన్యుల భూములకు రక్షణ కల్పించడానికే కూటమి ప్రభుత్వం ఈ చట్టం తెచ్చింది. జగన్‌రెడ్డి హయాంలో రాష్ట్రం నలుమూలలా భూ కబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయి. రాత్రికి రాత్రి భూమి రికార్డులు మార్చివేసి భూములు కొట్టేశారు. ఉత్తరాంధ్రలో

(మిగతా 2వ పేజీలో)

# కొడంగల్‌లో ఫార్మాసిటీ కాదు.. పారిశ్రామిక కారిడార్

సీఎం రేవంత్ పై విధంగా వ్యాఖ్యానించారు. సేకరిస్తున్న భూములకు అందించే పరిహారాన్ని పెంచే అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. లగచర్ల ఘటనలో కుట్ర చేసిన వారిని వదిలిపెట్టబోమన్న సీఎం.. ఈ ఘటనలో రైతులపై నమోదైన కేసుల విషయాన్ని పరిశీలిస్తామన్నారు. కాగా లగచర్ల ఘటన, అనంతర పరిణామాలపై సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు సహా పలువురు వామపక్ష నేతలు సీఎంకు వినతిపత్రం అందించారు. ఇదిలా ఉండగా.. తెలంగాణలో అధికారం చేపట్టి డిసెంబరు 7నాటికి ఏడాది అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై శనివారం సాయంత్రం సచివాలయంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజయోత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు ఈ ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలన్నారు.

**4న పెద్దపల్లిలో సభ..**

తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతోపాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. డిసెంబరు 4న పెద్దపల్లి జిల్లాల్లో యువతతో విజయోత్సవ సభ జరపాలని నిర్ణయించారు. అదే వేదికగా గ్రూప్-4తోపాటు వివిధ పోస్టులకు ఎంపికైన 9వేల మందికి నియామక పత్రాలు అందించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇక డిసెంబరు 7, 8, 9 తేదీల్లో రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. డిసెంబరు 9న సచివాలయం ముఖద్వారం ఎదుట ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని సీఎం నిర్ణయించారు. ఆరోజు సాయంత్రం జరిగే ఈ వేడుకలకు తెలంగాణ ఉ ద్యమకారులను, మేధావులను, విద్యావంతులను, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలని సూచించారు.

**శాఖలవారీగా ప్రగతి నివేదికలు..**

డిసెంబరు 1 నుంచి శాఖల వారీగా నిర్దేశించిన కార్యక్రమాలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులకు సీఎం సూచించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలన్నీ ఈ వారం రోజుల్లో జరిగేలా ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. తమ శాఖల వారీగా రోజుకో మంత్రి తొలి ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికతోపాటు భవిష్యత్తు ప్రణాళికను మీడియా ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. డిసెంబరు 7 నుంచి మూడు రోజులపాటు సచివాలయ పరిసరాలు, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిర్ధిసలా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మూడురోజులపాటు తెలంగాణ సంస్కృతి, కళారూపాలు ఉట్టిపడే కార్యక్రమాలతోపాటు మ్యూజికల్ షోలు, ఎయిర్ షో, డ్రోన్ షోలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లోనూ ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ నెల 30న మహబూబ్‌నగర్‌లో నిర్వహించ తలపెట్టిన రైతు సదస్సును 28 నుంచి మూడు రోజులపాటు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని



రైతులందరూ పాల్గొనేలా చూడాలన్నారు. దీనిని బహిరంగ సభలా కాకుండా వ్యవసాయ రంగంలో రైతులకు అవగాహన కలిగించేలా అవగాహన సదస్సుగా నిర్వహించాలని సూచించారు. ఈ అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో అధికారులతో రేవంత్ సమావేశమయ్యారు.

**హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీలు**

హైదరాబాద్ నగరం తాగునీటి అవసరాల కోసం కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల నుంచి 20 టీఎంసీల గోదావరి నీటి తరలింపునకు సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుందనే వివరాలతోపాటు నీటి లభ్యతపై అధ్యయనం చేయాలన్నారు. డిసెంబరు 1న టెండర్లకు వెళ్లేలా కార్యచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ మేరకు శనివారం తన నివాసంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.

**తెలంగాణ తల్లి విగ్రహ పనులను పరిశీలించిన సీఎం**

సచివాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే తెలంగాణ తల్లి విగ్రహ పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం మరోమారు పరిశీలించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సమావేశం ముగిసిన అనంతరం విగ్రహ పనుల వద్దకు వెళ్లారు.

**23 లక్షల మందికి రుణమాఫీ**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ పథకం కింద ఇప్పటివరకు 23 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందని అధికారులు సీఎం రేవంత్‌రెడ్డికి తెలిపారు. ఆధార్ నంబర్లు, బ్యాంకు ఖాతాల పేర్లలో తప్పులు, కుటుంబాల నిర్ధారణ కారణాలతో కొన్నిచోట్ల కొంతమందికి రుణమాఫీ జరగలేదని పేర్కొన్నారు. రుణమాఫీ జరగలేదంటూ ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో.. పథకం కింద ఇప్పటివరకు జరిగిన మాఫీ వివరాల నివేదికను అధికారులు ముఖ్యమంత్రికి అందజేశారు.

# చిన్న కాళేశ్వరానికి రూ. 571 కోట్లు

**మిగులు పనుల పూర్తికి పాలనా అనుమతులు**

**రెండేళ్లలో 45 వేల ఎకరాలకు నీరు**

**సమీక్షలో మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు వెల్లడి**



హైదరాబాద్: చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మిగులు పనుల పూర్తికి ప్రభుత్వం రూ.571 కోట్లతో పాలనాపర అనుమతులు జారీ చేసిందని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. మంథని నియోజకవర్గం పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయడానికి 2007లో ప్రారంభించిన ఈ ప్రాజెక్టుకి సంబంధించిన 75 శాతం పనులు పూర్తయ్యాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టును ప్రాధాన్య ప్రాజెక్టుల జాబితాలో చేర్చి సత్వరం పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. శ్రీధర్‌బాబు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శనివారం జలసౌధలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసి 45 వేల ఎకరాలకు సాగునీరు, 0.5 టీఎంసీలను తాగునీటి అవసరాలకు అందిస్తామన్నారు. గోదావరి నుంచి అప్రోచ్ కాల్వ ద్వారా నీళ్లను కన్నెపల్లి వద్ద ఒకటో పంప్‌హౌస్‌కి తరలించి అక్కడి నుంచి మందిరం చెరువు, ఎర్ర చెరువుకు, ఆ తర్వా త రెండో పంప్‌హౌస్‌కి ఎత్తిపోస్తారు. మొత్తం 4.2 టీఎంసీలను రెండో పంప్‌హౌస్‌కు పంప్‌చేస్తారు. కాగా, వరదకు తెగిపోయిన రుద్రారం చెరువు పునరుద్ధరణ పనులు చివరి దశకు చేరుకున్నాయి.

**శ్రీరాంసాగర్ నీటితో 28 వేల ఎకరాల ఆయకట్టు**

మంథని నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ కింద 28,800 ఎకరాల ఆయకట్టు ఉంది. డీ%-%83 డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా గుండారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలు చేరుకోవాలి. అక్కడి నుంచి 24 మైనర్ కాల్వల ద్వారా మొత్తం 28,800 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉంది. కాలక్రమేణా కాల్వల్లో పూడిక చేరడంతో నిర్దేశిత ఆయకట్టుకు నీరు అందడం లేదు. గుండారం చెరువు నుంచి చివరి వరకు మరమ్మతులు చేసినీటి సామర్థ్యాన్ని పెంచాలని శ్రీధర్ బాబు ఆదేశించారు.


# ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

**పథకాల అమలు ప్రభుత్వ విచక్షణాధికారమని వెల్లడి**

**అందులో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పిన హైకోర్టు**

**ప్రతీ అంశానికి గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదని స్పష్టీకరణ**

**అవినీతి జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్లకు సూచన**



హైదరాబాద్: గూడు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక కోసం నియమించిన ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విధాన నిర్ణయం ప్రకారం ప్రయోజనకరమైన పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి విచక్షణాధికారం ఉంటుందని చెప్పింది. అలాంటి అంశాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. ఇందిరమ్మ కమిటీలను సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేందర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. అయితే, ఏ ఉద్దేశం మేరకు పథకం ప్రారంభించారో.. దానికి విరుద్ధంగా అమలు జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్‌కు స్వేచ్ఛనిచ్చింది. ఇందిరమ్మ ఇంటి పథకం కింద తొలిదశలో 4,50,000 గృహాలను నిర్మించాలని, లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని సంకల్పించింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటుచేస్తూ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి 2024, అక్టోబర్ 11న జీవో 33 జారీచేశారు. స్థానికులతో ఈ కమిటీలను కలెక్టర్ ఎంపిక చేస్తారు. పంచాయతీల్లో సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి కమిటీ చైర్మన్‌గా ఇద్దరు స్వయం సహాయక సంఘాల మహిళలు, మరో ముగ్గురు (ఒక బీసీ, ఒక ఎస్సీ లేదా ఎస్టీ తప్పనిసరి) సభ్యులుగా ఉంటారు. మున్సిపల్ వార్డుల్లో కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈ జీవోను సవాల్ చేస్తూ ఏలేటితోపాటు మరొకరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి తీర్పు ఇటీవల వెలువరించారు.

**పారదర్శకంగానే అమలు: ఏఏజీ**


పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'ఎలాంటి అర్హతలు పేర్కొనకుండా సభ్యుల ఎంపిక చట్టవిరుద్ధం. ఇష్టం వచ్చిన వారిని, పార్టీలకు చెందిన కార్యకర్తలను సభ్యులుగా నియమించే ప్రమాదం ఉంటుంది. గ్రామ సభలు, వార్డు కమిటీల ప్రస్తావన లేకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయడం సరికాదు. ఈ కమిటీలను రద్దు చేయాలి'అని కోరారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'రాష్ట్రంలో ఇళ్లు లేని వారి కోసం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కమిటీలున్నా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేస్తారు. ఆవాస్ ప్లస్ 2024 యాప్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాకే ఎంపిక జరుగుతుంది. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా పథకం అమలు ప్రక్రియ సాగుతోంది. ఈ పిటిషన్లను కొట్టివేయాలి'అని చెప్పారు.

**గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదు..**

'పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 6(8) ప్రకారం లబ్దిదారుల ఎంపికకు గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదు. ఈ కేసులో పంచాయతీలో కార్యదర్శి, మున్సిపల్ వార్డులో వార్డుస్థాయి అధికారి ప్రజాపాలన కింద వచ్చిన దరఖాస్తులపై సర్వే నిర్వహిస్తారు. యాప్‌లో కుటుంబంతోపాటు ఆదాయ వివరాలను నమోదు చేస్తారు. అర్హత ప్రమాణాల ప్రకారం లబ్దిదారులను నిర్ధారిస్తారు. పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి స్వేచ్ఛ, విచక్షణ ఉంటుంది. యాప్, కమిటీలు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ.. ఇలా పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. నచ్చిన వారిని కమిటీలు ఎంపిక చేసుకుంటాయని, పిటిషనర్లు భయపడటం అర్థంలేనిది'అని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

# బీజేపీ మహా విజయం

దక్కకపోవడం విశేషం. ఇండియా కూటమికి ఫలితాలు ఊరటనిచ్చాయి. అక్కడ జేఎంఎం సారథ్యంలోని ఇండియా కూటమి హోరాహోరీ పోరులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని నిలువరించి అధికారాన్ని నిలబెట్టుకుంది. 81 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 56 చోట్ల విజయం సాధించింది. కూటమి సారథి జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) దుమ్ము రేపింది. 43 స్థానాల్లో బరిలో దిగిన సీఎం హేమంత్ సోరెన్ పార్టీ ఏకంగా 34 సీట్లలో విజయ కేతనం ఎగరవేయడం విశేషం. దాని భాగస్వాముల్లో 30 చోట్ల పోటీ చేసిన కాంగ్రెస్ 16, 6 చోట్ల బరిలో దిగిన ఆర్జేడీ 4, 4 చోట్ల పోటీ చేసిన సీపీఐ (ఎంఎల్-ఎల్) 2 స్థానాలను గెలుచుకున్నాయి. ఎన్డీఏ కూటమి కేవలం 23 సీట్లకే పరిమితమైంది. బీజేపీ 21 చోట్ల గెలుపొందింది.



# చిన్న వెంకన్న ఆలయంలో ఈ దోపిడీని ప్రశ్నించే వారే లేరా?

రొటేషన్ పద్ధతిలో వీరు ఆ కుర్చీ ఎంచుకుని తెచ్చుకుని డ్యూటీలూ ఏరి కోరి ఏపించుకోవడం ... అలాగే డ్యూటీ వేయటం జరుగుతుంది... ఆ డ్యూటీ ఏపించిన అధికారికి.. కొంత సొమ్ము ముట్టజెప్పడం జరుగుతుంది... ఎందుకంటే ఆ కుర్చీలో లక్షల్లో సంపాదన వస్తుంది... అలాగా ఆ డ్యూటీ వేసే వ్యక్తి ఏళ్ల తరబడి అదే సీటులో ఉండటం వలన ....మిగతా ఉద్యోగస్తులు అన్యాయం జరుగుతుంది... ఈ దేవాలయంలో పర్మినెంట్ ఎంప్లాయేమో ఒక అటెండర్ గాను.... ఈయనకు నచ్చిన వ్యక్తి అయితే లక్షల్లో సంపాదించే సీటు.. వేయడం జరుగుతుంది... ఇవి అన్ని తెలియని చైర్మన్.ఆయనకు తెలియజేద్దాము అంటే.... ఆ చుట్టుపక్కల అంతా ( చైర్మన్ వస్తే ఆయన దగ్గర వీరే ఉంటారు) ఇప్పటికైనా ఈ సంస్కృతికి ముగింపు పలకాలని దేవస్థానం సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.... పూర్తి వివరాలు తర్వాత భాగం

# మహారాష్ట్ర ప్రగతి పథాన్ని ఎన్నుకుంది

**మహాయుతి విజయంపై పవన్ హర్షం**

**ఏపీ డిప్యూటీ సీఎం ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో అభ్యర్థుల విజయం**

అమరావతి, నవంబరు 23 : మహారాష్ట్ర ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమికి జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ ఘన విజయం ప్రధాని మోదీ దూరదృష్టి గల నాయకత్వంపై మహారాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. మహాయుతి అభ్యర్థులకు మద్దతుగా మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. మహారాష్ట్రలోని తెలుగువారి అభివృద్ధి, సంక్షేమం కోసం కొత్త ప్రభుత్వం కృషి చేయాలని, మహారాష్ట్ర-ఏపీ మధ్య పరస్పర సహకారాన్ని కొనసాగించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

**వంద శాతం స్ట్రైక్‌రేట్**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి మద్దతుగా ప్రచారం చేసిన అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. దేగ్లూర్, భోకర్, లాతూర్, షోలాపూర్ నగరంలోని మూడుస్థానాలు, బల్లార్‌పూర్, చంద్రాపూర్, పుణె కంటోన్మెంట్, హడ్సర్‌పూర్, కస్బాపేట్ నియోజకవర్గాల్లోని మహాయుతి అభ్యర్థులను గెలిపించాలని పవన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో అన్నింటా విజయం దక్కడంతో మరోసారి 100 శాతం స్ట్రైక్‌రేట్ అందుకున్నారు. లాతూర్ సిటీ, దేగ్లూర్ అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ తొలిసారి విజయం సాధించడం గమనార్హం.

# రేవంత్ ప్రచారం పనిచేయలేదు

**కాంగ్రెస్ అబద్ధాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదు: కిషన్‌రెడ్డి**



హైదరాబాద్, నవంబరు 23 : మహారాష్ట్ర ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం పనిచేయలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ కోసం రేవంత్, తెలంగాణ ప్రజల నుంచి కోట్ల రూపాయలు వసూలుచేసి మహారాష్ట్ర పంపించినా.. అది కూడా పనిచేయలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అనేక రకాల తప్పుడు ప్రచారం చేసినా అక్కడి ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వంలోని డబు ల్ ఇంజన్ సర్కార్‌కే అత్యధిక ఓట్లు, సీట్లతో మరోసారి పట్టం కట్టారని చెప్పారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'బీజేపీ వస్తే రిజర్వేషన్లు పోతాయని, మరాఠీలకు అన్యాయం జరుగుతందని లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసి కొంత లబ్ధి పొందారు. కానీ, 5 నెలల్లోనే ప్రజలకు వాస్తవం అర్థమైంది. ఇంత పెద్ద విజయం అందించార'ని చెప్పా రు. రాహుల్ చిలకపలుకులకు, రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని చేసుకుని అసత్య ప్రచారాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు. ప్రజాతీర్పును గౌరవించకుం డా కాంగ్రెస్ నేతలు ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందంటూ విమర్శించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.

**కాంగ్రెస్ కుట్రలను గుర్తించారు: డీకే అరుణ**

కాంగ్రెస్ కుట్రలు, తప్పుడు ప్రచారం మహారాష్ట్ర ఎన్నికల్లో పనిచేయలేదని బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టే సెంటిమెంట్ రాజకీయాలను కాంగ్రెస్ చేసిందని ఆమె ఆరోపించారు.

# వైసీపీ హయాంలో విచ్చలవిడిగా భూ కబ్జాలు

వైసీపీ మాజీ మంత్రి బొత్స కుటుంబం 2,000 ఎకరాల భూమిని కొట్టేసిందన్న ఆరోపణలు వచ్చాయి. అనంతపురం జిల్లాలో మాజీ మంత్రి ఉషా శ్రీ చరణ్ రూ.30 కోట్ల విలువైన 160 ఎకరాల భూములను కొట్టేసి తన భర్త పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే... 'గుడ్‌మార్నింగ్' అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకొంటూ మరో పక్క భూములు మింగేశారు. ఇటువంటి భూ రాబందులకు వైసీపీలో లెక్కే లేదు. వీరి చేతుల్లో చిక్కుకొన్న భూములను వెనక్కు తీసుకోవడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. సామాన్యుల హక్కులను కాపాడాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇన్ని దుర్మార్గాలు చేసి కూడా జగన్‌రెడ్డి ఇంకా అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించాలని ప్రయత్నం చేస్తున్నారు" అని ఆనంద్ సూర్య విమర్శించారు.

# రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి.



జన సముద్రం న్యూస్ కారంపూడి. నవంబర్ 23.68వ ఏపీ ఎస్ జి ఎఫ్ ఇంటర్ డిస్టిక్ ఖో ఖో పోటీలను స్థానిక పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయనకు బ్రహ్మనాయుడు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటలపాటలతో అలరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ అండర్ 14 బాలబాలికల జోనల్ ఇంట్రెస్ట్ ఖో ఖో పోటీలను ఇంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు, పాఠశాల అధ్యాపక సిబ్బందికి, వేదిక మీద వివిధ హెూదాల్లో ఉన్న పెద్దలకు, పాత్రికేయ మిత్రులకు మరి ఇక్కడికి విచ్చేసిన పోలీస్ అధికారులకు అందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. క్రీడలు శారీరక దారిద్యాన్ని పెంచుతాయి, మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి. అసెంబ్లీ సమావేశాల్లో క్రీడల మీద ప్రత్యేకమైన చర్చ కూడా జరిగిందన్నారు.గతంలోనే తెలుగుదేశం పార్టీ మండలానికి ఒక మినీ స్టేడియన్ని ఏర్పాటు చేయాలి, క్రీడలను ప్రోత్సహించాలని చెప్పి కొంతమేర పని జరిగినప్పటికీ, అన్ని నియోజకవర్గాల్లో మరి ఆ విధంగా అన్ని మండల కేంద్రాల్లో మినీ స్టేడియంలు ఏర్పాటు చేయలేదని, ప్రయత్నాలు ప్రారంభించాలని చెప్పేసి కూడా నిన్న మాట్లాడటం జరిగింది అని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యంగా క్రీడాకారులకు తెలియజేస్తాను విద్యాశాఖని లోకేష్ బాబు విద్యాశాఖను తీసుకున్నప్పుడు మేము అందరం కూడా ఒక రకంగా ఆశ్చర్యానికి లోనయ్యామని ఆయన విద్యాశాఖను తీసుకోవడం వెనక మరి ఆంతర్యం క్రమంగా అర్థమవుతూ వస్తుందన్నారు. దేశానికి వెన్నెముక యువత అటువంటి యువతని ఏ విధంగా తీర్చిదిద్దాలి, ఈ దేశానికి ఉత్తమ పౌరులను ఎలా అందించాలి, అలాగే విద్యాశాఖలో సమూలమైన మార్పులు తీసుకురావాలి, అన్ని విభాగాల్లో కూడా మరి అప్రెటేషన్ జరగాలి అనే ఆలోచనతో నిజంగా విద్యాశాఖను నిర్వహించటం అనేది ఒక క్లిష్టమైన బాధ్యత, బాధ్యతలను చేపట్టే విద్యాశాఖలో మనం ఏం చేయాలి ఉన్న లోకాన్ని ఏ విధంగా సరిదిద్దాలి అని చెప్పి ఆలోచన చేస్తూ రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రంలో విద్యాశాఖ దేశంలో నిలబడాలన్న ఆయన ఆకాంక్ష ఫలించాలని ఈ సందర్భంగా హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను అన్నారు. మానసిక వికాసం శారీర దౌరిద్యం, క్రీడాకారుడికి ఎప్పుడు కూడా రోగనిరోధక శక్తి కూడా బలంగా ఉంటుంది. కరోనా సమయంలో నిజం అయిందని ,కార్మికులు కూడా కరోనా మహమ్మారిని ఎదిరించగలిగిన శక్తి శారీరక శ్రమ కలగ చేసిందన్నారు. పిల్లలందరూ కూడా సెల్ ఫోన్ కనీసం ఒక్క గంటైనా మరిచి ఎవరికీ నచ్చిన క్రీడల్లో వాళ్ళు శారీరకంగా మరి శ్రమను కలిగించే క్రీడల్లో పాల్గొంటే మంచి శారీర దారుద్యం, అలాగే మంచి శారీర ఆకృతి కూడా ఏర్పడుతుంది అన్నారు. మానసికంగా మీకు ఎంత ఒత్తిడి ఉన్నా మీరు రిలీవై మళ్ళీ చదువుల్లో కూడా రానిస్తారు. ఈ రాష్ట్రంలో మరి విద్యార్థిని, విద్యార్థులకు, క్రీడాకారులకు వీళ్ళందరికీ కూడా సముచితంగా ముఖ్యంగా క్రీడాకారుల విషయంలో గతంలో రెండు శాతం ఉన్న రిజర్వేషన్ ని మూడు శాతానికి కూడా పెంచడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన నిర్వహణకులకు మరొకసారి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఒక యజ్ఞం లాగా పల్నాడులో ఒక గుర్తింపు తెచ్చే విధంగా ఈ చారిత్రాత్మక బ్రహ్మనాయుడు హైస్కూల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మరి మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పంగులూరి పుల్లయ్య, పంగులూరి అంజయ్య, బోల్నేడి శ్రీను, ఉన్నం లక్ష్మీనారాయణ, కారంపూడి సర్పంచ్ సరస్వతి భాయ్ బాలు నాయక్, చప్పిడి రాము, జనసేన పార్టీ సమన్వయకర్త బుసా రామాంజనేయులు, భారతీయ జనతా పార్టీ నాయకులు శెట్టి హనుమంతరావు, కర్ణ సైదారావు, గోళ్ళ సురేష్ యాదవ్, ఎంఈఓ 1 శ్రీనివాసరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ బాలు నాయక్, అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ మోదిన్స,ఇంచార్జ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుబాబు, కటికల బాలకృష్ణ, తండం మస్తాన్ జానీ, ఎస్పిఆర్ కృష్ణ, శంకర్, తదితర ఎన్డీయే కూటమి నాయకులు, అన్ని జిల్లాల పీటీలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పిన ఎమ్మెల్యే జూలకంటి : తోట వీరాంజినేయులు



జనసముద్రం న్యూస్, నవంబర్ 22 వెల్దుర్తి మండలం.

నియోజకవర్గంలో మరియు గుండ్లపాడు గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని గుండ్లపాడు గ్రామ వాస్తవ్యులైన టిడిపి పార్టీ కార్యకర్త తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజినేయులు అన్నారు. గత వైసిపి పాలనలో మా అక్రమ కేసులు పెట్టి వేధించారని ఈ కూటమి ప్రభుత్వ పాలనలో ఎలాంటి అక్రమ కేసులు ,అక్రమ అరెస్టులు లేవని ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు. గ్రామంలో తాగునీటి విషయమై పైపులైన్లు మరియు సైడ్ కాలువలు, రోడ్ల మరమ్మతులు, నూతన సీసీ రోడ్లు లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం 20లక్షల రూపాయలు ఆల్రెడీ శాన్షన్ చేసి ఉన్నాయని త్వరలో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధికి చిరునామా తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఆదాయం లేని రాష్ట్రంగా ఉన్నప్పటికీ వృద్ధాప్య పింఛన్లు 3000 నుంచి 4000 చేసిన ఘనత ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వాలంటీర్లతో పని లేకుండా ప్రతి నెల వృద్ధాప్య పింఛన్లు 4000 వికలాంగులు పింఛన్లు 6000 ఒకటి, రెండు రోజుల్లోనే సచివాలయం ఉద్యోగుల చేత అందిస్తున్న ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సలహాలు తీసుకొని తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాలనలో మరెన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరిగి రాష్ట్రం ముందుకు సాగుతుందని తోట వీరాంజనేయులు అన్నారు. అటు రాజధాని అమరావతి నిర్మాణం జరగాలంటే కూటమి ప్రభుత్వం మరి కొంతకాలం అధికారంలో ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనను ఒక కొడుకు లాగా చూసుకుంటున్నారని, ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఆదుకుంటున్నారని వీరాంజనేయులు అన్నారు.



## దళిత వీర అవార్డు గ్రహీత పేరు పోగు జార్జి కి ఎన్ఎంఎస్ పండుగ వేదికపై ఘన సత్కారం

జనసముద్రంన్యూస్, నవంబర్ 24.

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ళ రైల్వేపేట నందు గల సత్యవేద క్రీస్తు లూథరన్ దేవాలయం నందు జరిగిన ఎన్ఎంఎస్ పండుగ వేదిక మీద దళిత వీర అవార్డు గ్రహీత దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం మండాది గ్రామానికి చెందిన పేరుపోగు జార్జి ను పూలదండలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోఏఇఎల్ సి వెస్ట్ గుంటూరు సినడు వైస్ ప్రెసిడెంట్ రైట్ రెవరెండ్ ఏ.జేమ్స్ , వెస్ట్ గుంటూరు సినడు పల్నాడు ఫీల్డ్ రైట్ రెవరెండ్ బిషప్ జె.ప్రభాకర్ రావు, వెస్ట్ గుంటూరు సీనడు పల్నాడు ఫీల్డ్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ డి.దేవానంద్, పల్నాడు ఫీల్డ్ సెక్రెటరీ ఏ.యాకోబు, మండాది ప్యారిస్ పాస్టర్ ఆరు మూల సుధాకర్, డెలిగేట్ దోరగొడ్ల బుజ్జి, ఏఇఎల్ సి ఫాస్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









## దాతల సహాయంతో 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, నవంబర్ 23, మాచర్ల నియోజకవర్గం. పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో 23.11.2024 అనగా శనివారం దాతలుగా వుటుకూరి మల్లికార్జున రావు ధర్మపత్ని శైలజ, ఆతుకూరి కృష్ణారావు ధర్మపత్ని అంజని, భవనారి రమేష్ ధర్మపత్ని అనంతలక్ష్మి, చింతా యలమంద ధర్మపత్ని విజయలక్ష్మి, మిత్తింటి రామారావు ధర్మపత్ని అనసూర్య, మండవ పానకాలు(లేటు) ధర్మపత్ని హనుమాయమ్మ వారి కుటుంబ సభ్యులు కలిసి 300 మందికి భోజనాలు పంపిణీ చేశారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, కందుకూరి వెంకటేశ్వర్లు, వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి, ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, కన్వీనర్ భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, మహిళ అధ్యక్షురాలు ఇమ్మడిశెట్టి కోమలి, వెచ్చ రాజ్యలక్ష్మి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కందుకూరి దేవి, ఊటుకూరి వాణి, పల్లా పద్మ, బచ్చు నాగమణి, ఆతుకూరి లక్ష్మి, ఖజం రామలక్ష్మి, కోట వరలక్ష్మి, తదితరులు ఈ నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## కార్తీక శనివారం సందర్భంగా మల్లిడి శ్రీనివాసరెడ్డి శ్రీమతి రామాలక్ష్మి దంపతులు చేతులు మీదగా స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,నవంబర్:23తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది..29వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక శనివారం సందర్భంగా మల్లిడి శ్రీనివాసరెడ్డి(ఎం.ఎస్. ఆర్) వారి శ్రీమతి రామాలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు,మల్లిడి చెల్లారెడ్డి శ్రీమతి మాణిక్యం దంపతుల కుమారుడు మల్లిడి శ్రీనివాసరెడ్డి(ఎం.యస్. ర్) శ్రీమతి రామాలక్ష్మి దంపతులు వారి కుమారుడు చెల్లారెడ్డి శ్రీమతి లావణ్య వారి కుమార్తె రాధ్యనిహారా రెడ్డివారి రెండవ కుమారుడు మల్లిడి సతీష్ రెడ్డి మరియు వారి కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.

## ఎన్ ఆర్ ఐ కూని .గంగమ్మ అద్భుత అన్నదానం



రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 23

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్నంపల్లి గ్రామ వాస్తవ్యులు ప్రస్తుత ఎన్నారై మహిళ కూని .గంగమ్మ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం నందు వారి కుమారుడు కూని హరీష్ జ్ఞాపకార్థం వయో వృద్ధులకు వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు దివ్యాంగులకు దివ్యాంగ మహిళలకు దివ్యాంగ పురుషులకు బాల బాలికలకు చిన్నారు లకు అద్భుతమైన మహెూన్నత అన్నదానం జరిపించారు కువైట్ ప్రాంతంలో ఉంటూ జీవనోపాధి పొందుతున్న చిన్నంపల్లి వాస్తవ్యులు కూని గంగమ్మ ఎంతోమంది పేదల ఆకలి తీర్చుటకు వారి బంధువుల ద్వారా జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె క్రాస్ రోడ్డులోని ఖాదర్ భాషా జనరల్ ఫ్యాన్సీ స్టోర్ నందు నిత్యవసర సరుకులను ఒక రోజు మూడు పూటలకు సరఫరా నిత్యవసర సరుకులను కొనుగోలు చేసి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం వర్కింగ్ మేనేజర్, దట్టం రఘురామయ్య ద్వారా జీవనజ్యోతి ఆనంద నిలయం కు చేర్చి 23-11-2024 అద్భుతమైన ప్రత్యేక అన్న దానం జరిపించారు అన్నదానం జరిపించిన ఎన్నారై కువైట్ కూని గంగమ్మ వారికి ముక్కోటి దేవతల ఆశీస్సులు జీవితకాలమంత ఉండాలని గంగమ్మ వారి సహాయముతో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా ముక్కోటి దేవతల ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు గంగమ్మ వారికి వారి బంధుమిత్రులకు ప్రత్యేకంగా తెలిపారు



## నేడు జరిగే కార్తీక వనభోజన కార్యక్రమానికి నలుమూలల నుండి బలిజలందరూ తరలిరండి

### అన్ని రంగాలలో ఉండే బలిజలందరూ ఏకీకృతమవ్వండి

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 23

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నవ్యాంధ్ర కాపు(బలిజ )సంఘం ఆధ్వర్యంలో రేపు అనగా 24 ఆదివారం రోజున లక్కిరెడ్డిపల్లి -రాయచోటి మెయిన్ రోడ్, మర్రిచెట్టు దగ్గర, దాసి రెడ్డి మిట్ట సమీపంలో కార్తీక మన మహెూత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నవ్యాంధ్ర కాపు సంఘం కమిటీ సభ్యులు తెలియజేశారు. ఉదయం 9 గంటలకు ధాత్రీ (ఉసిరి)వృక్షం వద్ద కార్తీక దీపములను వెలిగించి, శ్రీ తులసీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి పూజా కార్యక్రమం నిర్వహించి ప్రసాదము వితరణ చేసి కార్తీక వనసమారాధన చేయడం జరుగును. నలుమూలల నుంచి వచ్చిన బలిజలందరూ సమావేశమై సమస్యల పైన చర్చించి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమం మధ్యాహ్నం 12. 30 గంటలకు వనభోజనం ఏర్పాటు చేయడం జరుగును. చుట్టుపక్కల అన్ని మండలాల లోని గ్రామాలకు కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికలను అందజేశారు అందని వారు ఎవరైనా ఉంటే ఇదే మా ఆహ్వానం అనుకోని నలుమూలల నుండి బలిజ కులస్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది

## ఆదివారం ఘనంగా జన్మదిన వేడుకలు టిడిపి యువ నాయకులు షాహుల్ ఖాన్



రాయచోటి - జనసముద్రం దినపత్రిక నవంబర్,23 ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న శ్రేయోభిలాషులు ఆదివారం ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న షాహుల్ ఖాన్ మరి ఇంకెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని సుఖ సంతోషాలతో , వ్యాపారంలో, రాజకీయాల్లో ముందుకెళ్లాలని ఆకాంక్షిస్తూ మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న శివారెడ్డి, అనిల్ స్నేహితులు, తదితరులు తెలియజేయడం జరిగింది.





## లేఔట్ పనులు పరిశీలించిన కలెక్టర్ శ్రీధర్ చామకూరి

కలకడ - జనసముద్రము దినపత్రిక నవంబర్, 23

కలకడ కట్ట కింద లేఅవుట్లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇండ్లను అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటి నిర్మాణం లో ఏదైనా సమస్య ఉంటే అధికారులు సత్వరమే పరిస్కారం చేయాలని ఆదేశాలు జారీ చేసారు. ఇంకా ఇండ్లు నిర్మించుకోని వారు ఉంటే డిసెంబర్ నెల లోపు నిర్మించుకోవాలని,నిర్ణీత గడువు లోపు నిర్మించుకోకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ ఆగిపోతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు గారిని మర్యాద పూర్వకంగా కలిసిన సుండుపల్లె మండలం గుట్టకిందారాచపల్లె గ్రామం నాయునివారిపల్లె టీడీపీ యువకులు

సుండుపల్లి- జనసముద్రం దినపత్రిక నవంబర్,23

సాయంత్రం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో సుండుపల్లె మండలం గుట్టకిందారాచపల్లె గ్రామం నాయునివారిపల్లె టీడీపీ యువకులు కలిసి విచ్చేసి రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు గారిని మర్యాద పూర్వకంగా కలిసినారు.



## ఫాస్ట్ న్యూస్ కార్యాలయంలో రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస్ రాజు

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 23 ఫాస్ట్ న్యూస్ చైర్మన్ పెద్దపల్లి శేఖర్ ఆహ్వానం మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని ఫాస్ట్ న్యూస్ కార్యాలయాన్ని రాజంపేట జనసేనపార్టీ పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరి శ్రీనివాస రాజు మరియు రిటైర్డ్ %ూూ×% కడిమేల శ్రీనివాసులు సందర్శించారు. అనంతరం ఫాస్ట్ న్యూస్ కార్యాలయాన్ని సందర్శించిన యల్లటూరు శ్రీనివాస్ రాజు గ మరియు కడేమెల శ్రీనివాసులు ఫాస్ట్ న్యూస్ చైర్మన్ పెద్దపల్లి శేఖర్ గారు పూలమాలవేసి దృశ్యాలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయచోటి ఇంచార్జి నిమ్మనపల్లి పవన్ కుమార్, ఫాస్ట్ న్యూస్ పెద్దపల్లి అశోక్, రాయచోటి రూరల్ రిపోర్టర్ షేక్ సిరాజ్, వీరబల్లె మండల రిపోర్టర్ శ్రీనివాసులు, ఫాస్ట్ న్యూస్ సోషల్ మీడియా రాయలసీమ ఇంచార్జ్ కిరణ్ కుమార్,చిన్నమండెం రిపోర్టర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.





## అయ్యప్ప దీక్ష ఆరోగ్య రక్ష

## నామాలగుట్ట పై గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ

### అయ్యప్ప భజనలతో పరవశించిన అయ్యప్ప భక్తులు

లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 23

అయ్యప్ప దీక్ష ఆరోగ్య రక్ష అని గురుస్వాములు చెల్లు గంగరాజు, వెంకటేష్, గంగాధర్ రాజు, సుధీర్ కుమార్ , వేణు , బుజ్జి స్వాములు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని నామాల గుట్టపై వేలసిన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి పడిపూజను చేల్లు గంగరాజు , వెంకటరమణ కుటుంబ సభ్యులు పడిపూజను నిర్వహింప చేశారు. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహనికి అభిషేక పూజలు నిర్వహించి అయ్యప్ప భజనలు చేస్తూ అయ్యప్ప మాలాధారణ భక్తులు పరవశించిపోయారు. పూజా కార్యక్రమానంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివ శంకర్ రెడ్డి, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## టాస్క్ ఫోర్సు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 23 జనసముద్రం న్యూస్

ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎస్టీఎఫ్) డీఎస్పీగా వి.శ్రీనివాసులు రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్.సుబ్బారాయుడును కలుసుకున్నారు. తరువాత టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ.శ్రీనివాస్ తో సమావేశమయ్యారు. శ్రీనివాస రెడ్డి ఇది వరకు సూళ్లూరుపేట డీఎస్పీగా పని చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



## లక్కిరెడ్డిపల్లి నవ్యాంధ్ర బలిజ సంఘం కార్తీక వన సమారాధన, మరియు వనభోజన కార్యక్రమం

### రాజంపేట టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం నకు ఆహ్వాన పత్రిక అందించిన కమిటీ సభ్యులు

లక్కడిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 23

లక్కిరెడ్డిపల్లె రాయచోటి రోడ్డు దాసిరెడ్డి మిట్ట మర్రిచెట్టు వద్ద మామిడి వనంలో 24వ తేదీ ఆదివారం జరగబోయే కార్తీక వన సమారాధన మరియు వనభోజన కార్యక్రమాలకు, ముఖ్య అతిథిగా రావాలని రాజంపేట టిటిడి ఇంచార్జ్ బాలసుబ్రమణ్యం నకు కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగినది ఆహ్వానాన్ని మన్నించి ఆయన కచ్చితంగా వస్తానని కమిటీ సభ్యులకు తెలియజేస్తూ వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకుడు కరెడ్ల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు, కడియాల ప్రసాద్, అధ్యక్షుడు కావలి ఆంజనేయులు, కార్యదర్శి గంటా వెంకటకృష్ణ, కోశాధికారి యనమల విశ్వనాథ్, ఉపాధ్యక్షులు, నగబోతు భాస్కర్, సోమల ఈశ్వరయ్య, సోమల శివ, రెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రాబోయే రోజుల్లో.. "రాహుల్ గాంధీనే".. ప్రధాని అంటున్న గోశాల దేవి

### కేరళ రాష్ట్రంలో వయ్యా నాడు లోక్సభ ఉప ఎన్నికల్లో ఐదు లక్షల ఓట్లు మెజార్టీతో గెలిచిన ప్రియాంక గాంధీ





అన్నమయ్య జిల్లా ఇన్చార్జిన్ న్యూస్ నవంబర్ 23 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గోశాల దేవి రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య ఆధ్వర్యంలో ఎన్నికల్లో ప్రియాంక గాంధీ చారిత్రక విజయం సాధించిన సందర్భముగా నియోజకవర్గంలో స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి గోశాల దేవి. రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాళ్ళ శాంతంగా మాట్లాడుతు. కేరళ రాష్ట్రంలో వయ నాడు లోకసభ ఉప ఎన్నికల్లో సుమారు. 5. లక్షల ఒట్లు మెజార్టీతో లోక్సభ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ గెలుపొందారు... అని ఉప ఎన్నికల ఫలితాల పై స్పందించారు కాగా జార?ండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జే ఎం ఎం. కూటమి ఘనవిజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కూటమి ఎన్నికల్లో ధన బలం అధికార బలముతో పాటుగా ఎన్నికల్లో ఈ వి ఎం ల. అక్రమాలకు పాల్పడి సాధించిన విజయం.. కర్ణాటక రాష్ట్రంలో మూడు అసెంబ్లీ సీట్లు కూడా కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది అని తెలిపారు అయితే ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ముస్లింలకు ఇతర బలహీన వర్గాలను పోలీసులు తుపాకులతో బెదిరించి ఓటింగ్ లో పాల్గొన్న కుండా చేసి. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినందు వల్లే అక్కడ బిజెపి గెలిచిందని ఆరోపించారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మహా ప్రభంజనంలా విజయం విజయం సాధిస్తుందని మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు బిజెపి పార్టీకి ప్రధానమంత్రి మోడీకి చెంపపెట్టుగా ఉందని. 2029. లో అటు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడం కచ్చితం అని ఇటు రాష్ట్రంలో వైఎస్ షర్మిల రెడ్డి ముఖ్యమంత్రి కావడం కచ్చితంగా ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎల్లంపేట మండల నాయకులు సిగమాల రమేష్ నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు

# క్రీడల అభ్యున్నతి.. క్రీడాకారులను ప్రోత్సహించడంలో కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుంది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**ఏకగ్రీవంగా ఎన్నికైన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ... వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన యలవర్తి**

**నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..ఏపీ సిడబ్ల్యుసి చైర్మన్ రావి**

**మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేలా తమ కమిటీ పని చేస్తుంది: వైస్ చైర్మన్ యలవర్తి**





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.23. కూటమి ప్రభుత్వంలో క్రీడలకు అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని... అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభమైన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియానికి పూర్వవైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏపీ సిడబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి..ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు.శనివారం జరిగిన ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నికల్లో వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం అధికారికంగా ప్రకటించారు .. ముందుగా నియామక పత్రాలు అందజేసిన ఎలక్షన్ ఆఫీసర్.. అనంతరం కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్, పర్వతనేని జగన్మోహన్రావు విగ్రహాలకు ఎమ్మెల్యే రాము,రావి,యలవర్తి మరియు నూతన కమిటీ సభ్యులు పూలమాలలతో నివాళులర్పించారు. వైస్ చైర్మన్ యలవర్తి, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాము, రావి, పూలమాలలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా ఆవిర్భవించిన ఎన్టీఆర్ స్టేడియానికి పూర్వ వైభవం తీసుకురావడంలో మనందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ స్టేడియం కమిటీకు ...ఏకగ్రీవంగా ఎన్నికైన యలవర్తి ప్యానల్ కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియ జేశారు. కూటమి ప్రభుత్వంలో స్టేడియం అభివృద్ధికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. సిడబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ స్టేడియం ద్వారా యువ క్రీడాకారులను ప్రోత్సహించేలా ఎందరో మహానుభావులు పనిచేశారన్నారు. రాబోవు రోజుల్లో ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడలను ప్రోత్సహించేలా విరివిగా క్రీడా పోటీలను నిర్వహించాలని కమిటీ సభ్యులకు రావి సూచించారు.కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టేడియం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మహానుభావులు ఆకాంక్షలకు అనుగుణంగా... యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తూ.. మట్టిలో మాణిక్యాలను గుర్తించేలా.. తమ కమిటీ పని చేస్తుందన్నారు. ప్రత్యేక స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి.. స్టేడియం కీర్తి ప్రతిష్టలు దశ దిశలా వ్యాపించేలా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ లను కూటమి నేతలు, అభిమానులు గజ మాలలతో ఘనంగా సన్మానించారు.కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన అట్లూరి భవాని ప్రసాద్, గోగినేని వెంకటరత్నం, గుండిమెడ రాఘవేంద్రరావు, మున్నలూరి లక్ష్మీణరావు, మాగంటి వీరభద్రరావు, ప్రవీణ్ కుమార్ జైన్, దోప్పలపూడి రవి, వల్లభనేని ప్రసాద్, పర్వతనేని రూపలావణ్య, పొట్లూరి వంశీ కృష్ణ, నర్రా రత్న శేఖర్, అట్లూరి శ్రీదేవిలను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ తాసిల్దార్ రామకోటేశ్వరరావు, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, టిడిపి నాయకులు చింతయ్య,విర్ల వెంకటేశ్వరరావు, వసంతవాడ దుర్గారావు, చేకూరు జగన్ మోహన్ రావు, పొట్లూరి కృష్ణారావు, అల్లాడ శ్రీనివాస్, నేషనల్ కోకో రిఫరీ మడక ప్రసాద్, స్టేడియం జిమ్ కోచ్ మారేళ్ళ వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉద్యోగులు, వివిధ క్రీడా విభాగాల కోచ్ లు, క్రీడాకారులు, కూటమి పార్టీల నాయకులు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# అదానీసంస్థతో ఎపి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దుచేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్



జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,నవంబర్23,సౌరవిద్యుత్ కొనుగోలు ఒప్పందంలో 2029కోట్ల రూపాయల భారీ ముడుపులు అధికార, ప్రతిప్రతిపక్ష పార్టీలకు ముట్టజెప్పినట్లు అమెరికా తూర్పు న్యూయార్క్ జిల్లా కోర్టు తెలియజేసింది. అదానికి ప్రజల సంపదను దోచిపెట్టేందుకు ఈ భారీ అవినీతి చోటుచేసుకున్నట్లు స్పష్టమవుతోందన్నారు. భారీ ముడుపులు చెల్లించిన అదానీతో పాటు ముడుపులు తీసుకున్నవారిని తక్షణమే అరెస్టు చేయాలని, ఎపి ప్రభుత్వం చేసిన ఒప్పందాలను రద్దుచేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దుచేయాలని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో జగ్గునాయుడు పాల్గొని మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం అదానికి కేటాయించిన భూములను, ప్రజల సంపదను వెనక్కి రాబట్టాలని, రాష్ట్రంలో అదానీ డిస్కంలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని రద్దుచేసి స్మార్ట్ మీటర్లను నిలుపుదల చేయాలని కోరారు. గౌతమ్ అదాని, మరో ఏడుగురు నిందితులు సెకీ నుండి ఆంధ్రప్రదేశ్ డిస్కాములు ఏడు గిగావాట్లు సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేయడానికి 2019%-%24 మధ్యకాలంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం 2029 కోట్లు ముడుపులు తీసుకున్నట్లు అమెరికా కోర్టు వెల్లడిరచింది. సౌర విద్యుత్ యూనియట్కు యాభైపైసలకే ప్రజలకు అందించొచ్చని నిపుణులు చెబుతున్నా ప్రభుత్వం వినలేదన్నారు. అదానీ లాభాలకోసం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపటానికే ప్రభుత్వం ముడుపులు తీసుకొని పెడచెవిన పెట్టిందన్నారు. చంద్రబాబునాయుడు, పవన్కళ్యాణ్ లు ఈ విషయంపై ఇప్పటికీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నష్టదాయకమని ప్రారంభం నుండి సిపిఎం పార్టీ తెలుపుతున్నా ప్రభుత్వం వినిపించుకోలేదన్నారు. 2019%-%-20మధ్య సెకీ ఒప్పందమేగాక రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్లాంట్లు, విశాఖలో డేటా సెంటర్, గంగవరంపోర్టు వంటి వివిధ ప్రాజెక్టులను అదానీ గ్రూపు సంస్థతో ఒప్పందం చేసుకుందన్నారు. తక్షణమే ఈ ఒప్పందాలన్నీ రద్దుచేయాలని కోరారు. గంగవరం పోర్టును స్టీల్ప్లాంట్కు అప్పగించాలని, డేటా సెంటర్ను ప్రభుత్వమే నిర్వహించాలని సూచించారు. ఎపిలో అదానికి కట్టబెట్టిన ప్రజల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం సందర్భముగా అదానీ దిష్టి బొమ్మను దగ్ధం చేసారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుబ్బారావు, పి.పైడిరాజు, వి.కృష్ణారావు, నాయకులు జి.అప్పలరాజు, కె.కుమారి, వై.రాజు, పి.వెంకటరావు, జి.వి.ఎన్.చలపతి, కుమార్మంగళం, అప్పారావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రబీలో మాగాణికి భీమా సౌకర్యం

జనసముద్రం న్యూస్ రెంటచింతల నవంబర్ 23.

పల్నాడు జిల్లాకు రబీలో మాగాణి వరి పంటకు పీఎంఎఫ్ బివై పథకం ద్వారా భీమా చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని జిల్లా వనరుల కేంద్రం శిక్షణాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం సత్రశాలలో నిర్వహించిన శిక్షణా శిబిరంలో అన్ని గ్రామాల అన్నదాతలు పాల్గొన్నారు.బీమా చేయడం వల్ల తుపానులు, కరువు, అకాల వర్షాలు, సంభవించినప్పుడు అన్నదాతలకు ఆర్థిక భరోసా కల్పిస్తుంది. ఎకరాకు రూ.42వేల వరకు భీమా సౌకర్యం ఉంటుంది. అందుకోసం హోలికులు ఎకరాకి రూ. 630లు డిసెంబరు 31లోగా చెల్లించాలని సూచించారు. పంట రుణం పొందిన రైతాంగాన్ని ప్రీమియం సొమ్ము బ్యాంకులు వసూలు చేసి భీమా కంపెనీకి చెల్లిస్తారు. రుణం పొందిన అన్నదాతలు సీఎస్సీ, సచివాలయంలోని డిజిటల్ సహాయకులు, సొసైటీలు, పోస్టాఫీసులకు వెళ్లి ఆధార్, కాలుగా పంట వేసిన ధృవపత్రం, బ్యాంకు వివరాలు అందజేసి ఆన్లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి తక్షణమే రశీదు పొందాలి. ఈ-క్రాప్ నమోదు తప్పని సరిగా చేయించుకోవాలి. కార్యక్రమంలో ఏఓ బ్రహ్మారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులను ప్రారంభించిన శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనంద రెడ్డి.

జనసంద్రం న్యూస్ కారంపూడి, నవంబర్ 23. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమం చేపట్టమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన కారంపూడి మండలం మిర్యాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయం ను, సి.సి రోడ్లను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామంలోని సీ.సీ రహదారులు అన్ని నిర్వీణయం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రం వ్యాప్తంగా సీ.సీ రహదారులను తీర్చిదిద్దారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండేందుకే నూతన సచివాలయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల ఏడుకొండలు, పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య వున్నం లక్ష్మీనారాయణ, కటికల బాలకృష్ణ, గోళ్ల సురేష్ యాదవ్, మునుగోటి సత్యం, తాతిరెడ్డి, బండ్ల అభిలాష్,సాంబశివరావు, మేకల అంకిరెడ్డి,సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి కస్య నాయక్, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 26న మంజుల ప్రమాణ స్వీకారం

## - మంత్రి దుర్గేష్ నీ కలిసిన మంజుల రెడ్డి.

జన సముద్రం న్యూస్ రెంటచింతల, నవంబర్ 23.హస్తకళల అభివృద్ధికి తోడ్పాటునిస్తానని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చినట్లు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ చేరెడ్డి మంజులారెడ్డి తెలిపారు. విజయవాడలో మంత్రి కార్యాలయంలో శనివారం కలిసి హస్తకళల సంస్థ గురించి చర్చించినట్లు వెల్లడించారు. ఈ నెల 26న విజయవాడ లోని శిల్పారామంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమానికి నర్సరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల, గురజాల ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి యరపతినేని శ్రీనివాసరావు ముఖ్య అతిధులుగా హాజరైతున్నట్లు తెలిపారు.



## పామిడి లో ఘనంగా "ఆయ్యప్ప స్వామి పడిపూజ" కార్యక్రమం

జనసముద్రం న్యూస్ నవంబర్ 23 ( పామిడి )

పామిడి పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా తంబళ్లపల్లి బాల్ రెడ్డి వెంకటరామిరెడ్డి తన ఇంటి నందు కార్తీకమాసం శనివారం రోజున ఆయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా భక్తి,శ్రద్ధ లతో కార్యక్రమన్ని అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు, మరియు శివమాల ధరించిన భక్తులు, ఆంజనేయస్వామి మాల ధరించిన భక్తులు ఈ కార్యక్రమన్ని ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి గణపతిపూజ, లక్ష అర్చన, పంచామృతాభిషేకం, సుబ్రహ్మణ్యం స్వామి అమ్మవారి అభిషేకం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమనికి అన్నదానం దాతగా బాల్ రెడ్డి వెంకట్రాంరెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పడిపూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.





## శ్రీశైలం పుణ్యక్షేత్రం గేట్లు మూసివేత

## కార్లు గుడి లోపలికి పోనివ్వట్లేదు ఇబ్బంది పడుతున్న భక్తులు

జన సముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం (నవంబర్ -2024( నంద్యాల జిల్లా) శ్రీశైలంగత నాలుగు నెలలుగా శ్రీశైలం పుణ్యక్షేత్రం అయినటువంటి స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చేటువంటి భక్తులకు ముఖ్యంగా వృద్ధులకు గేట్లు వేయటం వల్ల ఒక కిలోమీటర్ దూరం నుంచి కార్లు ఆపుకొని నడిచి రావటం ఇబ్బంది కలుగుతుంది దేవస్థానానికి ఎటువైపు ఎల్లాలో తెలియక కార్లు రోడ్లపై ఆపుకొని దేవస్థానానికి వచ్చేటువంటి భక్తులకు ఇబ్బంది కలుగుతుంది

# ప్రతి కుటుంబంలో, "మహిళలను స్వశక్తితో" రాణించాలి

## -వ్యాలి గ్రీన్ గార్మెంట్ అధినేత, పి. జీవానంద రెడ్డి




జనసముద్రం న్యూస్ నవంబర్ 23 ( పామిడి రూరల్ )

పామిడి మండల పరధి లో ఉన్నటువంటి గజరాంపల్లి గ్రామం నందు వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమను శనివారం రోజున, మహిళల అభివృద్ధికి చేయూత, ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థులు, వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ని సందర్శించిన మోడల్ స్కూల్ విద్యార్థులు శనివారం రోజున వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో మహిళల అభివృద్ధికి చేయూతనందించే విధంగా ఉపాధి కల్పించడం చాలా ఆనందకరంగా ఉందని ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పామిడి మండలం గజరాంపల్లి గ్రామం నందు ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమను శనివారం గార్లదిన్నె ఏపీ మోడల్ స్కూల్ 10 క్లాస్ విద్యార్థులు, ఇంటర్మీడియట్ స్టూడెంట్స్ , ఉపాధ్యాయులు సందర్శిం చారు. పరిశ్రమలో ఉన్నటువంటి మిషన్లు, మిషనరీలు, ఐరన్ సెక్షన్ , క్వాలిటీ సెక్షన్ భోజనం చేయడానికి క్యాంటీన్ ఇలా ఫ్యాక్టరీలో వర్క్ చేస్తున్నటువంటి అన్ని క్షుణ్ణంగా చూసి విద్యార్థులు ఆనందం వ్యక్తం తెలియజేస్తూ ఉపాధి కోసం ఎక్కడో ఇతర రాష్ట్రాలకు వెళ్లిన రోజులు ఉన్నాయని పనికి పోతే గాని పూట గడవని స్థితిలు ఉన్నాయని ఇప్పుడు స్థాని కంగా నియోజకవర్గ జిల్లా ప్రజల కోసం ఇక్కడ ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్యంగా మహిళలకు చేయుచునందించాలని ఫ్యాక్టరీ నిర్మించినందుకు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాకే సతీష్, ఉపాధ్యాయులు ఒకేషనల్ నరసింహామూర్తి,టీచర్స్ అరుంధతి, జ్యోతి 10%త్ర% క్లాస్ విద్యార్థులు , ఇంటర్మీడియట్ స్టూడెంట్స్, ప్రొడక్షన్ మేనేజర్ అశోక్, అకౌంటెడ్ పవన్, క్వాలిటీ ఇన్చార్జి నారాయణ, మెకానిక్ బాషా, క్వాలిటీ మేనేజర్ చిధానంద్ , రీసెప్షన్ అప్సనా, సుధాకర్ రంగా సుధా వెంకటేష్,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్ర ఆవిష్కరణ

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 23)

హుజురాబాద్: హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ నవంబర్ 26న భారత రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల నవంబర్ 26 మంగళవారం రోజున భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కార్లతో యాత్ర ఉంటుందని ఇట్టి యాత్ర ఎల్కతుర్తి మండలం నుంచి మొదలుకొని భీమదేవరపల్లి , అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్ మీదుగా హుస్నాబాద్ చేరుకొని అంబేద్కర్ చౌరస్తాలో ముగింపు సభ ఉంటుందని మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజల కోసం అనుగుణంగా ఉన్నప్పటికీ ఈ మధ్య కొందరు మనువాదులు, బూర్జువ నాయకులు రాజ్యాంగంను మారుస్తామని బహిరంగం ప్రకటనలు చేస్తున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని మరియు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ పేరు మీదుగా విజ్ఞాన కేంద్రాలు చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘ పక్షాన డిమాండ్ చేస్తున్నాం .భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టినరోజును ప్రపంచ జ్ఞాన దినోత్సవం ప్రకటించారు అంతటి



మహామేధావుని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నారు ఆ మహానీయుడి ఆశయాల కోసం అనునిత్యం కొనసాగిస్తూ గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాల్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం తరపున కమిటీలు వేస్తూ ప్రజలను చైతన్య పరిచేవిధంగా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్, వేల్పుల రత్నం, తునికి సమ్మయ్య, శనిగరం భాస్కర్, బత్తుల రాజలింగం, వేల్పుల ప్రభాకర్, ఆకునూరి సారయ్య, వేల్పుల భాస్కర్,ఎర్ర కార్తీక్ ,వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నరు

# మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమానికి శ్రీకారం

**గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి**

**- సమగ్ర కులగణన సర్వేను ప్రజలందరు ఉపయోగించుకోవాలి.**

**- గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అందజేస్త: ప్రణవ్.**

**- సీఎంఆర్ఎఫ్ చెక్కులు నేరుగా లబ్దిదారుల ఇంటికి పంపిణీ.**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 23)

వీణవంక:గ్రామ సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని దాంట్లో భాగంగానే మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది లక్షల 20వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.పేద ప్రజలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో



భాగంగా కార్యకర్తలకు,ప్రజలకు భరోసానిస్తూ గ్రామంలోని ప్రధాన సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అలాగే సమగ్ర కులగనన ద్వారా రాబోయే కాలంలో ప్రజలకు మరిన్ని మంచి కార్యక్రమాలు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని,ఈ సర్వే పట్ల అవగాహన లేని వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దీనిపై ఎలాంటి ఆందోళన చెదవలసిన అవసరం లేదని అన్నారు.వీణవంక మండలానికి సంబందించి ఇప్పటికే 78 లక్షల అభివృద్ధి నిధులు మంజూరుచేశామని,దానికి సంబందించి ప్రొసీడింగ్స్ కూడా వచ్చాయని రాబోయే కాలంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఇంటింటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఒడితల ప్రణవ్ హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలం లోని కనపర్తి, వల్భపూర్, వీణవంక,రామకృష్ణాపూర్, పోతిరెడ్డిపల్లి,కొండపాక, రెడ్డిపల్లి,ఘన్ముకుల, వివిధ గ్రామాల లో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే అందజేసిన్నారు.. ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ ఆపద సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరాగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ఆందోళన పడవలసిన అవసరం లేదని అన్నారు.

# బీసీల సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ,

**ఈనెల 25న రవీంద్రభారతిలో సభ.**

**శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.**

మహబుబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 23 మహబూబాబాద్ పట్టణ పరిధిలోదేశ జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఈనెల 25వ. తేదీన హైద్రాబాద్ రవీంద్రభారతిలో జరగనున్న 'బీసీల సమరభేరి" పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా కోఆర్డినేటర్ కమ్మగాని కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో శంతన్ రామరాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా వుండి ఉత్పత్తి శ్రేణులుగా దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా వున్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురయ్యారని వాపోయారు. డెబ్బయ్ అయిదుకోట్ల మంది బీసీలు ఆర్థిక, సామాజిక దోపిడీకి, తీవ్ర అసమానతలకు గురువుతున్నారని విచారం వ్యక్తం చేశారు. జనాభా దమాషా ప్రకారం నిధుల కేటాయింపులో, విద్య ఉద్యోగ పదోన్నతుల్లో తీవ్ర అసమానతలు, అవమానాలే బీసీలకు మిగిలాయాని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ కేంద్రంలో ఒక బీసీ మంత్రిత్వశాఖ లేకపోవడం సిగ్గు చేటన్నారు. ఈచర్య బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ఎద్దేవా చేశారు.బీజేపీ చెప్తున్న సబ్ కా సాత్, సబ్ కా వికాస్ కు అర్థం ఇదేనా ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగ రంగాల్లో బీసీల వాటా పెంచి క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలన్నారు. బీసీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేసి బీసీలకు సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. న్యాయ వ్యవస్థలో గణనీయ వాటా కోసం బీసీలు ప్రశ్నించాలన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా చట్ట సభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలు కేటాయించాలని అన్నారు. తద్వారా బీసీల్లోని అట్టడుగు వర్గాలు కూడా రాజకీయ చైతన్యంతో తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటారని ఆకాంక్షిచారు. అడుగడుగునా అన్యాయానికి గురవుతున్న బీసీల హక్కుల కోసం గత అర్ధదశాబ్ద కాలంగా పోరాడుతున్న జాతీయ బీసి సంక్షేమ సంఘం ఎన్నో



హక్కులను సాధించిందన్నారు. అందులో భాగంగా జాతీయ అధ్యక్షులు ర్యాగ కృష్ణయ్య ఆధ్వర్యంలో సోమవారంనాడు రవీంద్రభారతిలో జరిగే సభను జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. తమకు తెలియకుండానే జరుగుతున్న నష్టాన్ని, కష్టాన్ని బీసీలు గుర్తించి రణం చెయ్యాలని లేకుంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవని అన్నారు. ఐక్యతే మన బలమని పోరాటమే మన ఆయుధమని హితబోధ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బండోజు ఉపేంద్రాచారి, చిత్తారి సోమన్న, పైండ్ల యాకయ్య, నల్ల అవేత్ కుమార్, తోట సురేష్, నలమాస విక్రమ్, బొల్లేపల్లి శ్రీనివాస్, కోలా సత్యం, పరశు రాములు పాల్గొన్నారు.



## హుజురాబాద్ లో యోగా శిక్షణ తరగతులు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 23 )

హుజురాబాద్:హుజురాబాద్ మండలం బోర్నపల్లి ఆయుర్వేద డిస్పెన్సరీలో యోగా శిక్షణ తరగతులు శనివారం ప్రారంభించారు. యోగ శిక్షణ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు శిక్షణ ఇస్తున్నట్లు యోగ శిక్షకురాలు మౌనిక తెలిపారు. పి హెచ్ సి పరిధిలోని ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు కు యోగ పై అవగాహన కల్పించారు. కావున ప్రజలు శిక్షణను వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు. కార్యక్రమంలో ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ సర్ డాక్టర్ బి.సరోజన,ఎఫ్ ఎన్ ఓ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన వసతుల కల్పించాలి

### ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్, కేశోరాం సిమెంట్ ప్రతినిధులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



జనసముద్రం న్యూస్ : నవంబర్ 23 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పరిశ్రమల పరిధిలో గల గ్రామాలు, మున్సిపల్ ఏరియాలలో కనీస వసతుల కల్పన బాధ్యత గా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ పరిధిలో ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్, కేశోరాం సిమెంట్ ప్రతినిధులతో కన్వర్జెన్స్ సమావేశం స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఎన్టిపిసి, సింగరేణి , కేశోరం సిమెంట్, ఆర్.ఎఫ్.సి.ఎల్ పరిశ్రమల పరిధిలో ఉన్న గ్రామాలలో పారిశుధ్యం, త్రాగు నీటి సరఫరా, స్ట్రీట్ లైట్స్ మొదలగు అంశాల బాధ్యతను సదరు పరిశ్రమలు చేపట్టాల్సి ఉంటుందని కలెక్టర్ ఆదేశించారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీలో త్రాగు నీటి సరఫరా పనులకు ప్రతిపాదనలు తయారు చేసే సమర్పించాలని కలెక్టర్ ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ల్యాబ్ అసిస్టెంట్ మృతి



( జన సముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 23)

హుజురాబాద్:పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద విద్య నగర్ కు చెందిన హెల్త్(ల్యాబ్) అసిస్టెంట్ వకులాభరణం రమేష్ (52) శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రమేష్ గత కొన్ని ఏళ్లుగా పట్టణంలోని డాక్టర్ రామలింగారెడ్డి హాస్పటల్లో ల్యాబ్ అసిస్టెంట్ గా సేవలం దించగా ,ప్రస్తుతం ఎల్కతుర్తి మండలలో హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. విధులు ముగించు కొని విద్య నగర్ లోని తన నివాసానికి వెళ్తుండగా అన్నపూర్ణ చౌరస్తా రోడ్డు దాటుతుండగా సైదాపూర్ క్రాస్ రోడ్డు వైపు వెళ్తున్న క్రమంలో భూపాలపల్లికి చెందిన కారు అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి రమేష్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో క్రాస్ రోడ్ లోని పండ్ల బండ్ల వద్ద ఎగిరిపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు%%% రమేష్ కు గత ఐదేళ్ల క్రితమే భార్య మృతి చెందగా పెళ్లీడుకు ఎదిగిన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రజలతో మమేకమై అంకితభావంతో కొన్నేళ్ల క్రితం ల్యాబ్ అసిస్టెంట్ గా సేవలందించిన రమేష్ ప్రభుత్వ వైద్యవర్గ శాఖలో హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ కుటుంబం చక్కదిద్దుకుంటున్న క్రమంలో ఆకస్మికంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని మిత్రులు, బంధువులలో తీవ్ర విషాదం నేలకొంది





## తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమిదిగా రివార్డ్స అందుకున్న మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారులు.

### అత్యధిక కన్విక్షన్ రేట్ గా మన మహబూబాబాద్ జిల్లా గంజాయి కేసు లొ 11 కన్విక్షన్స్, 39 మందికి జైలు శిక్ష.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 23

తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన రివార్డ్ మేళా లొ రాష్ట్రవ్యాప్తంగా గంజాయి కేసులలో ఎక్కువ కన్విక్షన్స్ మహబూబాబాద్ జిల్లా కు వచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఐపీఎస్ చేతులమిదిగా రివార్డ్స అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మాట్లాడుతూ.మహబూబాబాద్ జిల్లా లొ గంజాయి కేసులకు సంబంధించి ఎక్కువ కన్విక్షన్స్ రావడం అభినందనీయం అని అన్నారు.ఒక కేసులో దొషికి శిక్ష పడాలి అంటే కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నుండి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశపెట్టడంలో, దర్యాప్తు చేయడంలో ఎంతో శ్రమపడాల్సి ఉంటుంది అన్నారు.గంజాయి కేసులలో కన్విక్షన్స్ రావడంలో ప్రతిభ కనపరిచిన సిబ్బంది అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, మరిపెడ ఎస్.ఐ సతీష్, బయ్యారం ఎస్.ఐ తిరుపతి తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమిదిగా రివార్డ్స అందుకున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి సై టీఎస్ జె యు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 23 మహబూబాబాద్ జిల్లాతెలంగాణ ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని రాష్ట్ర నేతలతో కలసిన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్.జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలను అంద జేయాలి : టీఎస్ జెయుజర్నలిస్ట్ సంక్షేమ పథకాలకు, అక్రిడేషన్ కార్డులకు లింకు పెట్టవద్దు.. ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలి తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి టీఎస్ జేయు ఆధ్వర్యంలో వినతి. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జె యు) ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి టీఎస్ జేయు ఆధ్వర్యంలో సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపని నాగరాజు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ లు ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇల్లు ఇల్లా స్థలాల సమస్యలను సైతం పరిష్కరిస్తామని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు నేతలు మాట్లాడుతూ తెలంగాణలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతని వారు అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు వంటి అనేక సమస్యలను నివారించాలని వారు కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు అక్రిడిటేషన్ లింకును తీసివేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్రిడిటేషన్ కార్డులు పొందని అనేక మంది జర్నలిస్టులు తమ వృత్తి సేవలను కొనసాగించడంలో తీవ్రమైన ఆర్థిక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం కమిటీలను నియమించాలని, బాధితులకు న్యాయం అందించడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల, స్థలాలు కేటాయించడంలో ప్రస్తుత యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే సంఘాలకు మాత్రమే కాకుండా ప్రభుత్వం స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు (వీరంతా జర్నలిస్టులే) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ చేయాలని వారు కోరారు. తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, చిన్న పత్రికలు, మీడియాకు ఆర్థిక సాయం అందించడానికి ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం రూపొందించాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్నది ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వార్తల సేకరణలో ప్రమాదకర పరిస్థితులు, ఆరోగ్య ప్రమాదాలు, వృత్తి సంబంధిత బెదిరింపులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కాపాడడానికి ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జర్నలిస్టుల ఆసుపత్రి చికిత్సలు, ప్రమాద బీమా, ఆరోగ్య సంబంధిత సహాయాలు పొంద గలగాలని, జర్నలిస్టుల సురక్షిత భవిష్యత్తు కోసం ఈ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 23

మహబూబబాద్ జిల్లా డిసెంబర్ 14, 2024 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ముందస్తు సమావేశాల్లో భాగంగా జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన మహబూబాబాద్ సబ్ డివిజన్ పోలీస్ ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ ఈ విధంగా చెప్పడం జరిగింది జిల్లా కోర్టులో వేల సంఖ్యలో కేసులు పెండింగ్ లో ఉన్నాయని అన్ని కేసులను ఏకకాలంలో పరిష్కరించడం సాధ్యం కాదని అందుకనే మన చేతిలో ఉన్న అత్యున్నతమైనటువంటి ఆయుధమైన లోక్ అదాలత్ ను వినియోగించుకుని రాజీపడ గలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు.వేల సంఖ్యలో ఉన్న కేసులను రాజీ చేసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి, సబ్ డివిజనల్ పోలీస్ ఉన్నతాధికారి తిరుపతిరావు, పబ్లిక్ ప్రాసెక్యూటర్, చిలుకమారి వెంకటేశ్వర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, డి సి ఆర్ బి సి ఐ సత్యనారాయణ, కోర్ట్ కానిస్టేబుల్స్ మొదలగు వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# చలి కాలం తీసుకోవాలిసిన జాగ్రతలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ,నవంబర్.23

మహబూబాబాద్ జిల్లా చలితీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. రాత్రి వేళ పొగ మంచుతో కూడిన గాలులు వీస్తున్నాయి రానున్న రోజుల్లో చలితీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండడంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ జి మురళీధర్ నేడు ఒక ప్రకటన లో తెలిపారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదముందని, ఈ నేపథ్యంలో ముఖ్యంగా వృద్ధులు, చిన్నారుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఎందుకంటే వారిలో రోగ నిరోదక శక్తి తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.చలికాలంలో వచ్చే వ్యాధులుచలి కారణంగా జ్వరం వంటిపై దద్దుర్లు రావచ్చు. దగ్గు, ముక్కు కారడం, శ్వాస సంబంధిత సమస్యలు, గొంతు నొప్పి, తుమ్ములు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి లక్షణాలు ఉన్న చిన్నారుల ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఏర్పడి నిమోనియా బారిన పడే అవకాశం ఉందని, గాలిద్వారా సూక్ష్మ జీవులు శరీరంలో ప్రవేశించి తెల్ల రక్తకణాలను నిర్వీర్యం చేయడంతో రోగ నిరోధక శక్తి తగ్గుతుందని కాబట్టి ప్రజలు క్రింద తెలిపిన జాగ్రతలు పాటించాలని తెలిపారు.చిన్న పిల్లలు వెచ్చగా ఉండటానికి స్వెటర్లు వేసి చెవులకు వెచ్చదనం కోసం టోపి పెట్టాలి. వీలైతే కాళ్లకు చేతులకు సాక్సులు, గ్లౌస్ లు వేయాలని నెలల వయసు గల చిన్నారులను తల్లి పొత్తిళ్లలో పడుకోబెట్టాలని, ఉదయం పూట ఎండలో ఉంచాలని, చిన్నారులతో ఉదయం ప్రయాణాలు చేయొద్దని, పిల్లలకు అవసరమైన అన్ని టీకాలు ఇప్పించాలని, రాత్రి వేళల్లో చల్లగాలి రాకుండా ఇంట్లో కిటికిలు తలుపులు మూసి వేసి వెచ్చదనం కోసం వేడి నిచ్చే హైవోల్టేజీ బల్బులను వేయాలని, ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వాడకూడదని కాచి చల్లార్చిన నీటిని తాగించాలని. వేడి వేడి ఆహార పదార్థాలను తినిపించాలని, కూల్డ్రింక్స్, ఇతర తినుబండారాలకు దూరంగా ఉంచాలని ఆయన తెలిపారు.



## ఎఫ్ ఎ క్యూ నామ్స్ ప్రకారం, ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి,

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 23

మహబూబబాద్ జిల్లాప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎఫ్ ఎ క్యూ నామ్స్ అనుసరించి రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యచ్చర్ అదనపు కలెక్టర్ అన్నారు,మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల ప్రకారం ఎఫ్ఎకి నామ్స్ అనుసరించి రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తె బాగుంటుందని, అందుకు మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కేంద్రం నుండి కొనుగుల్లు చేసిన ఆరు లారీల ధాన్యాన్ని తరలించడం జరిగిందని, రైతులు పూర్తిగా నిబంధనలు పాటిస్తు, అధికారులకు సహకరించి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు.ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని, రైతులకు కొనుగోలు కేంద్రాల వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఏపీఎం తదితరులు ఉన్నారు.



## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈరోజు అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న దాతలు, చెన్న స్వాతి మహేష్ , కరిపే మనీష్ మరియు ఇంకొల్లు సురేందర్ స్వామి, సందర్భంగా, ఇట్టి కార్యక్రమమును ఆర్ నరేంద్ర శర్మ శ్రీ నిరాకర్ సాహు పంతుల ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం ఇట్టి కార్యక్రమంలోమాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు కొలుపుల అమర్ తుమ్మల పాండు మండల పార్టీ అధ్యక్షులు పాండు మరియు బిఆర్ఎస్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురు స్వామి, మరియు శ్యాంసుందర్ ఘటాని,చీకటిమల్ల రాములు, పాలకుర్తి వేణుమాధవ్, గాదె శ్రీనివాస్, జిడిగం లక్ష్మయ్య, ఉపేష్ నామోజు, తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సుమారుగా 600 మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది

# అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీ

## మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు





జనసముద్రంన్యూస్ పోలవరం ప్రతినిధి,ఏలూరు జిల్లా: జీలుగుమిల్లి మండలం , కామయ్యపాలెం శివారు అటవీ ప్రాంతం లో నాటుసారా తయారీ కొరకు ఉపయోగిం చే 400 లీటర్ ల బెల్లపు ఊట ను ధ్వంసం చేయుట జరిగినది మరియు కామయ్యపాలెం గ్రామం నందు మత్తు పదార్థాల వినియోగం పై అవగాహనా సదస్సు నిర్వహించుట జరిగినది .

ఈ దాడుల లో ఎన్ఫోర్సుమెంట్ ఇన్సపెక్టర్ ఫణికుమార్ మరియు ఈఎస్ స్క్వాడ్ SI, Md ఆరిఫ్ మరియు సిబ్బంది , అదేవిధంగా జంగారెడ్డిగూడెం స్టేషన్ SI లు SNS సుబ్రహ్మణ్యం,Gవెంకటలక్ష్మిమరియుసిబ్బంది పాల్గొన్నారు.

# రామాపురం నుండి కడప కు వెళ్లే పల్లె వెలుగు బస్సు పరిస్థితి

రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రంన్యూస్ నవంబర్ 23
అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం బస్ స్టాప్ నందు పల్లె వెలుగు సమయం సాయంత్రం 6:00 గంటలు సమయంలో రాయచోటి నుండి కడపకు వెళ్ళు పల్లె వెలుగు బస్సు కు ఉద్యోగస్తులు విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు 6 గంటల సమయంలో ప్రయాణం ఎక్కువ చేస్తుండటం వలన పల్లె వెలుగు బస్సు రద్దీగా వెళ్తున్నది అధికారులు స్పందించి 6 గంటల సమయంలో ఇంకొక అదనపు బస్సు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు రాయచోటి ఆర్టీసీ డిఎంట స్కూల్ పిల్లలు బస్సుకు వేలాడుతూ వెళ్లడం వలన ప్రమాదాలు జరిగే



అవకాశం ఉంది కాబట్టి ఈ సమయంలో అదనపు బస్సులు నడపాలని కోరుతున్నారు

# 6,7,8 ఫారం లను ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు : మున్సిపల్ కమిషనర్



జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 23.
రాష్ట్ర ఎన్నికల కమీషన్ వారు మరియు జిల్లా కలెక్టరు / జిల్లా ఎన్నికల యుబి(UB) అధికారి, పల్నాడు వారు, స్పెషల్ సమ్మర్ రివిజన్ వర్క్ 2025 లో భాగముగా ఇచ్చిన ఆదేశములు ఏమనగా
తేది.23.11.2024 మరియు 24.11.2024 శనివారం మరియు ఆదివారం ఉదయం 09.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు ప్రతి పోలింగ్ స్టేషన్ కు కేటాయించబడిన బిఎల్వో లు సదరు పోలింగ్ స్టేషన్ పరిధిలోని బూత్ లెవల్ అధికారుల దగ్గర నూతన ఓటర్ నమోదు , చనిపోయిన ఓటర్లను గుర్తించడం, చిరునామా , ఫొటో మొదలైన మార్పులు మరియు చేర్పులు కి సంభందించిన ఫారం-6, 7 & 8 ఫారములను ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని మాచర్ల మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు తెలియజేశారు.

# మాచర్ల పురపాలక సంఘాన్ని తనిఖీ చేసిన ఉమ్మడి గుంటూరు జిల్లా మున్సిపల్ రీజనల్ డైరెక్టర్

జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 23.
మాచర్ల పురపాలక సంఘాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ హరికృష్ణ శనివారం సందర్శించి తనిఖీలు చేశారు. అందులో భాగంగా అడ్మినిస్ట్రేటివ్, వార్డ్ ఎనిమిటి సెక్రటరీలు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. తక్షణమే ప్రాపర్టీ టాక్స్, వాటర్ టాక్స్ పనులను వసూలు చేయాలని కమిషనర్ వేణు బాబును మరియు సిబ్బందిని ఆదేశించారు.




# మాచర్ల పట్టణ ప్రజలకు పురపాలక సంఘం వారి విజ్ఞప్తి




జనసముద్రం న్యూస్, నవంబర్ 23, పల్నాడు జిల్లా.
మాచర్ల పట్టణం లోని పోస్ట్ ఆఫీస్ నందు 25,26,27 తేదీలలో అకౌంట్ ఓపెన్ మెగా డ్రైవ్ ని ఏర్పాటు చేసి ఉన్నారు. అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత ఎన్ పిసిఐ(NPCI) లింక్ చేస్తారు, అలా ఎన్ పిసిఐ (NPCI)లింక్ అయిన వారికీ మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు సంబంధించిన డబ్బులు మీ బ్యాంక్ అకౌంట్ నందు జమ అవుతాయి కావున ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోగలరని మాచర్ల పురపాలక సంఘం వారు కోరుతున్నారు.
దీనికి కావాల్సిన ఫారంలు: 1)ఆధార్ కార్డు 2)ఫోన్ నెంబర్,3)Rs. 200/- ఫీజు వెంట తెచ్చుకోగలరు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



దొనకొండ జనసముద్రం న్యూస్,నవంబర్ 23:
మండలంలోఇటీవల కురిసిన వర్షాలకు వీధుల్లో చేరిన మురికి నీరు తొలగించడంతోపాటు కాలువలకు అవసరమైన సున్నము బ్లీచింగ్ పౌడర్లను చల్లి ప్రజలను సీజనల్ వ్యాధుల భారీ నుండి రక్షించుకోవాలని వైద్య అధికారి డాక్టర్ కే సునీత తెలిపారు,ప్రకాశం జిల్లా దొనకొండ మేనేజర్ పంచాయతీ మండలంలో మిగిలిన 18 పంచాయతీలలో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం వలన వీధులలో మరియు ఆయన గుంటలలో మురికి నీరు చేరడంతో మురికి నీటిలో దోమలతో పాటు దుర్వాసన వెదజల్లుతుంది దీంతో పంచాయతీలలోని ఎస్సీ, బిసి కాలనీలతోపాటు ఇతరత వీధులలో సున్నము బ్లీచింగ్ పౌడర్లను చల్లి దోమలు మరియు దుర్వాసన ల నుండి స్థానిక ప్రజలు తప్పించాలని పలువురు స్థానికులు కోరుచున్నారు..
ఈ సందర్భంగా డాక్టర్ కే సునీతను మాట్లాడుతూ
ఇప్పటికే గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల వచ్చిన మార్పులతో వైరల్ ఫీవర్లతో ప్రజలు అల్లాడిపోతున్నారని వెంటనే ఆయా అధికారులు ప్రజలకు సీజనల్ వ్యాధులు శోకకుండా కావలసిన చర్యలను చేపట్టి గ్రామాల్లో ఉన్న వీధులలో మురికి నీరు దోమలు లేకుండా మరియు తగు జాగ్రత్తలు పాటించాలని రోగ నిర్ధారణ చేసుకొని తదుపరి మందులు వాడాలంటూ తెలిపారు యాంటీబయటిక్ ఇంజక్షన్లు వాడి ఆర్ఎంపీల వద్ద ఇంజక్షన్లు వాడుతూ తక్షణమే తగ్గినట్లు చూసుకోవటం ఆనవాయితీగా మారింది
ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి ఆయా పరీక్షలు నిర్ధారణ చేసుకొని ఏ జరం డెంగు మలేరియా వైరల్ ఫీవర్ నిర్ధారణ అయిన తర్వాతనే సంబంధిత వైద్య అధికారిని కలిసి మెడిసిన్ వాడవల్సిందిగా తెలిపారు.

# .లక్ష్యాలు సాధించకపోతే చర్యలు తప్పవు

## మహిళా సాధికారితపై నిర్లక్ష్యం తగదు ప్రాజెక్టు డైరెక్టర్ విజయరాజు వెల్లడి

జనసముద్రం న్యూస్, నవంబర్ 23,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్,
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని, మహిళలను ఆర్థిక స్థితి మంతులుగా చేయటానికి నిర్దేశించిన మహిళా సాధికారితపై నిర్లక్ష్యం తగదని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా పరిషత్ ఇంచార్జ్ సి. ఇ. ఓ ఆర్ . విజయ్ రాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన లక్ష్యాలు సాధించక పోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం కొయ్యలగూడెం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జంగారెడ్డిగూడెం క్లస్టర్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఏడు మండలాల ఎంపీఎంలు, సి. సీలు , జిల్లా స్థాయి డీపీఎంలతో జరిగిన సమావేశానికి వచ్చిన ప్రాజెక్టు డైరెక్టర్ని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, రాష్ట్ర స్త్రీ నిధి డైరెక్టర్ తోట కృపామణి పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సంధర్బంగా జరిగన సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ మండలాల సమీక్షించారు. మహిళలను ఆర్థిక సాధికారత సాధించేలా చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఇప్పటికె ముఖ్యమంత్రి వర్యులు ప్రతీ ఇంట్లో ఒక మహిళను వ్యాపార



వేత్తగా తీర్చి దిద్దాలని పిలుపు నిచ్చిన విషయానని గుర్తు చేశారు. స్త్రీ నిధి ద్వారా, ఉన్నతి పథకం ద్వారా , బ్యాంక్ లింకేజ్ ద్వారా మహిళలు రుణాలు ఇప్పించాలని ఆదేశించారు.
ఈ రుణాలు ద్వారా యూనిట్లు తప్పని సరిగా నెలకొల్పేలా చూడాలన్నారు. అంతే గాక మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఒ ఎన్ డిసి ఆన్లైన్ ప్లాట్ఫార్మ్ లో నమోదు చేయాలని చెప్పారు.
ఇందుకోసం నిర్ధేశించిన లక్ష్యాలు ఎంతవరకు సాధించారనే విషయం సమీక్షీస్తూ వెనక బడిన మండలాల ఎంపిలను మందలించారు.
లక్ష్యాలు సాధించకపోతే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా స్థాయి డీపీఎం లు



సైతం తరచూ పర్యవేక్షించాలని సూచించారు. మహిళలు స్వయం సమృద్ధి సాధనకోసం జిల్లా కలెక్టర్ సైతం సమీక్షిస్తున్నారని తెలిపారు. అందువల్ల ఎవరూ నిర్లక్ష్యం ఉండవద్దని సున్నితంగా మందలించారు. ఏలూరు జిల్లా రాష్ట్రంలో మొదటి వరసలో నిలవటానికి సమిష్టి కృషి అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు.
ఈ కార్యక్రమంలో ఏడుమండలాల ఎంపీఎంలు , సీసీలు, కొయ్యలగూడెం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, రాష్ట్ర స్త్రీ నిధి డైరెక్టర్ తోట కృపామణి, డీపీఎంలు చింతలపూడి సుబ్బారావు, అనిత,విజయ కుమారి , రామోజీ రావు, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో జరిగిన బిసి శంఖారవంలో పాల్గొన్న బిసి సంక్షేమ శాఖ మంత్రి,జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్



జనసముద్రం న్యూస్ నవంబర్ 23 ( గుత్తి )
బిసి శంఖారావం వనభోజన రాష్ట్ర సభ కార్యక్రమంలో రాష్ట్ర బిసి నాయకులతో కలిసి సమావేశంలో పాల్గొన్న వెంకట శివుడు యాదవ్,బీసీలు అందరూ కలిసి బడుగుల అభ్యున్నతికి పాటుపడాలని పిలుపు గడిచిన ఐదేళ్లలో బీసీలు కన్యాయం జరిగిందని, ఎన్ డి ఏ కూటమి అధికారులకు వచ్చిన తర్వాత బడ్జెట్లో బీసీల అభ్యున్నత కోసం 39 వేల కోట్లు కేటాయించింది సందర్భంగా బీసీలందరూ ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలవాలి అని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకుడు ఆర్ కృష్ణయ్య, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ కర్నూలు ఎంపీ బస్తి నాగరాజు మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుబీ గొర్ల ఫెడరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ గారుబీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, మాజీ జెడ్పిటిసి బత్తిని వెంకటరాముడు రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రమ్మ తుగ్గలి నాగేంద్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాలాజీ గారు పలువురు టీడీపీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీశైలం పుణ్యక్షేత్రంలో స్వామి అమ్మవారి దర్శనానికి వచ్చిన అయ్యప్ప భక్తులు



జనసముద్రం న్యూస్( నంద్యాల జిల్లా) శ్రీశైలం పుణ్యక్షేత్రం
శ్రీశైలం పుణ్యక్షేత్రానికి స్వామి అమ్మవార్ల దర్శనానికి కార్తీక మాసం 3 వారం కావడంతో రోజు రోజు పెరుగుతున్న అయ్యప్ప స్వాములు దర్శనానికి రెండు మూడు గంటలు సమయం పడుతుందని రోడ్డుపైన బిక్ష చేస్తున్న అయ్యప్ప స్వాములు

# నకిలీ బస్సు పాస్ తో ఆర్టీసీ స్క్వాడ్ కు అడ్డంగా దొరికిపోయిన నకిలీ విలేఖరి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్,నవంబర్ 23, ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన బస్ లో స్క్వాడ్ మల్లికార్జున రావు తనిఖీలలో నకిలీ రిపోర్టర్ బాగోతం బయటపడింది. ఈరోజు దినచర్యలో భాగంగా షేక్ మదీనా భాష అనబడే వ్యక్తి ప్రస్తుతం మనుగడలో లేని రత్నప్రభ పేపర్ పేరు చెప్పుకుని ప్రభుత్వ కార్యాలయాల్లో దందాలు నిర్వహిస్తున్న ఇతను ఏ విశ్వనాథ్ అనే వ్యక్తి పేరు మీద ఉన్న స్టేట్ పర్సనల్ మార్ఫింగ్ చేసి నకిలీ పాస్ సృష్టించి రాష్ట్రవంతట ఆర్టీసీలో ప్రయాణం చేస్తుండగా జంగారెడ్డిగూడెం ఆర్టీసీ స్క్వాడ్ మల్లికార్జునరావు బస్సులోని ప్రయాణికులను పరిశీలిస్తుండగా అడ్డంగా దొరికిపోయాడు. అంతేకాక ఏ విశ్వనాధ్ పేరు చెప్పి ఆర్టీసీ స్క్వాడ్ ని బురిడీ కొట్టించి నకిలీ సంతకం పెట్టి అపరాదరుసుము కట్టి అక్కడ నుంచి ఉడయించాడు. అసలు బస్సు పాస్ గల ఏ విశ్వనాథ్ ఏ విధంగా స్పందిస్తాడో వేచి చూడాలి. ఈ తతంగం అంతా అతని కనుసైగల్లోనే జరుగుతుందని ఈ నకిలీ రిపోర్టర్ దందాలు నిర్వహిస్తున్నారని సమాచారం సంబంధిత ఆర్టీసీ అధికారులు ఇలాంటి నకిలీ విలేకరులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# 11 సీట్లు వచ్చిన వైసిపికి ఎమ్మెల్సీ పదవి పొందే అర్హత లేదు : పులి హరి



జనసముద్రం న్యూస్, మాచర్ల,
నవంబర్ 23, పల్నాడు జిల్లా.
మాచర్ల జనసేన పార్టీ ఆఫీసులో శనివారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గం అధ్యక్షుడు పులిహరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు 11 అసెంబ్లీ సీట్లు కే పరిమితం చేసిన వైసీపీ పార్టీకి ఎమ్మెల్సీ పదవి పొందే అర్హత లేదని అన్నారు. అలాగే వైసిపి పార్టీకి నిజాయితీ లేదు, నిబద్ధత లేదు. ఎమ్మెల్సీ పదవికి జనసేన పార్టీకి అర్హత ఉందన్నారు. జనసేన పార్టీకి ఆ పదవి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. 2019 ఎన్నికలలో జనసేన పార్టీకి ఒక సీటు కూడా రాలేదని, పవన్ కళ్యాణ్ రెండు చోట్ల ఓడిపోయారని, తెలుగుదేశం పార్టీకి కేవలం 23 సీట్లు వచ్చాయని ఎగతాళి చేసిన వైసిపి పార్టీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చి సరైన గుణపాఠం చెప్పారన్నారు. వైసిపి పార్టీ ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుదలతో, నిజాయితీతో ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకి తీసుకెళ్తున్నారన్నారు. గెలవకపోయినా సరే కౌలు రైతులకు తన సొంత డబ్బులు ఇచ్చి ఆదుకున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. అందుకే ఇప్పుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ డిప్యూటీ సీఎం అయ్యారని పులిహారి అన్నారు. ఈ సమావేశంలో దుర్గి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు మరియు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవా బావం కలిగి ఉండాలి

## ఎం పి పి ఎస్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు ఎస్ శివరామ హరి ప్రసాద్,



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం
మండల రిపోర్టర్, నవంబర్ 23,
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని పిల్లలు విద్యార్థి దశ నుంచే సేవ భావం కలిగి ఉండాలి అని కొయ్యలగూడెం ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్ శివరామ హరిప్రసాద్ అన్నారు
తమ పాఠశాలలోని ఐదవ తరగతి చదువుతున్న బేతా అన్షు అనే విద్యార్థి పాఠశాలలోని తమ తోటి విద్యార్థులకు తల్లిదండ్రుల సహకారంతో స్టీలు భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు అని ప్రధాన ఉపాధ్యాయుడు శివరామ హరిప్రసాద్ తెలియజేశారు ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాలలో బేతా అన్షు చిన్నప్పటి నుంచి తోటి వారికి సహాయం అందించాలి అనే గుణం కలిగి ఉండటం ఆనందదాయకమని బేత అన్షుకి వచ్చిన ఆలోచన ప్రతి విద్యార్థిలో ఉండాలి అని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు ఈ సందర్భంగా భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు అనంతరం విద్యార్థి బేతా అన్షు కు ప్రధానోపాధ్యాయులతోపాటుగా ఉపాధ్యాయని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో బేతా కుమారి ఉపాధ్యాయ రాలు బిందు రాణి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా రామావత్ రవీంద్ర కుమార్ పుట్టినరోజు వేడుకలు



జనసముద్రం న్యూస్,
నవంబర్ 23 : డిండి :
బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ పుట్టినరోజును పురస్కరించుకొని నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను ఆధ్వర్యంలో శనివారం పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి రవీంద్ర కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పీర్ మహమ్మద్,బల్మూల తిరుపతయ్య,చంద్రయ్య గౌడ్,లక్ష్మీపతి రాథోడ్,సీతారాం నాయక్,మునగపాటి శ్రీను,పట్టణ పార్టీ యూత్ అధ్యక్షులు ఎండి రషీద్,కాసుల ఐలేష్ చారి,జయవర్ధన్,నజీర్, బాసిద్,జాంగిర్,బుష్పాక రామస్వామి,సైదులు,పొలం శేఖర్,హుస్సేని,ఖలీల్,షౌకత్,జహీర్ కరీం,నూకం లాలు,శ్రీనివాసులు, కూతటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



నవంబర్ 23(జనసముద్రం న్యూస్ )

భువనగిరి పట్టణం లోని స్థానిక ప్రిన్స్ కార్నర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులుమున్సిపల్చైర్మన్పోతంశెట్టివెంకటేశ్వర్లుసంబురాలునిర్వహించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, మజాహర్, బర్రె నరేష్, పిట్టల బాలరాజ్, బెండ శ్రీకాంత్, మంగ ప్రవీణ్, సలావుద్దీన్, లయక్ అహ్మద్,పోకల యాదగిరి. అభిద్ అలీ. తదితరులు పాల్గున్నారు.

## రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### భీమారం మండలంలో మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన



నవంబర్ 23(జనసముద్రం న్యూస్ )భీమారం:

భీమారం మండలంలోని పోలంపల్లి సుంకరిపల్లి పోతనపల్లి బూర్గుపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సభావాత్ మోతిలాల్ శనివారం రోజున పరిశీలించారు అనంతరం రైతులతో మాట్లాడుతూ హార్వెస్టర్ ద్వారా వరి పంటను కోస్తున్నప్పుడు ఆర్పిఎం 18 ఉండేవిధంగా చూసుకోవాలని తద్వారా నాణ్యమైన ధాన్యం వస్తుందని అలాగే తేమశాతం 17 పైనఉండేవిధంగా చూసుకోవాలని ధాన్యం బస్తాలలో కొనుగోలు కేంద్రాలలో 41 కిలోలు తూకం వేయడం జరుగుతుందని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన దానికంటే ఎక్కువ కాంటా చేసినట్టయితే రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని క్షేత్రస్థాయిలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు అయినా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసిందని6303928682 నెంబర్ను రైతులు వినియోగించుకోవాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని రైతులు ఎవరు దళారులకు ధాన్యం అమ్ముకోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మి లాభాలు పొందాలని రైతులను కోరారు. వారి వెంట భీమారం తహసిల్దార్ ఏం సదానందం ఉన్నారు.

## గోపాలపూర్ గ్రామస్తుల కల నెరవేర్చిన వ్యాస స్కూల్ యజమాన్యం ప్రభుత్వాలు తీర్చని తమ కష్టాలు తీర్చిన వినోద్ నాయక్ గారికి ధన్యవాదములు : గ్రామస్తులు



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 23

ఇంద్రవెల్లి : ఇంద్రవెల్లి మండల కేంద్రం నుండి దాదాపు 25కిమీ దూరం లో ఉన్న మారుమూల గ్రామాలు అయిన గోపాలపూర్, కన్నాపూర్ తండా గ్రామాలు వాగు అవతల ఉండడంతో ఎటువంటి రహదారి సౌకర్యం లేక తమ పిల్లలని చదువుకి దూరం చేసి వెనుకబాటుతనం కి గురైతున్నారు.. ఈ విషయం తెలుసుకున్న వ్యాస గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ వినోద్ నాయక్ గారు ఆ గ్రామాల్లో పర్యటించి తల్లితండ్రులు తో మాట్లాడి తమ స్కూల్ వాహనాలు రిపేర్ అవుతాయి అని తెలిసినప్పటికి పిల్లల చదువు కంటే ఏది ముఖ్యం కాదు అని రోజు వాగు దాటించి మరి వాహనాలు పంపుతు అక్కడ తల్లితండ్రులు మరియు పిల్లలకి భరోసా కల్పించడం తో అక్కడ గ్రామస్తులు దండు లా కదిలి వ్యాస స్కూల్ లో అడ్మిషన్ తీసుకున్నారు...ఇందులో సహకరించిన సిరికొండ జడ్పీటీసీ రఘురామ్ గారు, అంద్ గూడ వార్డ్ మెంబెర్ సెల్కె న్యాను గారు,కిరణ్, శంకర్, దశ్రు సేట్, కర్తర్,సిబ్బంది రామేశ్వర్ గార్లకి స్కూల్ యజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...

## మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై హుజురాబాద్ లో బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు



( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 23)

హుజురాబాద్:మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో బీజేపీ /ఎన్ డి ఏ విజయం సాధించిన సందర్భంగా బీజేపీ హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు గంగిశెట్టి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకోవటం జరిగింది.. ఈ సందర్భంగా గంగిశెట్టి రాజు మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తిరిగి ప్రచారం చేసిన అన్ని నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ఓడిపోయింది.. కాంగ్రెస్ దొంగ హామీలు ఎవరు నమ్మలేదు.కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పి బీజేపీ /ఎన్ డి ఏ కి పట్టం కట్టారని తెలిపారు.ఈ విజయోత్సవ సంబరాల్లో జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, కౌన్సిలర్ నల్ల సుమన్,కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, తుమ్మల శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రావుల వేణు, సినియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, పట్టణ ఓబీసీ అధ్యక్షులు గంట సంపత్, ఎస్ సి మోర్చా అధ్యక్షులు బోరగల సారయ్య ,శక్తికేంద్ర ఇంచార్జి కొలిపాక వెంకటేష్,, బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య ,రాపాక రాజు తాళ్లపల్లి దేవేంద్ర తాళ్లపల్లి హరీష్ ,బోలగిరి రాజు కుసుమ సమ్మయ్య, మహారాజ రాజు, బాబర్ యాల రాజు రెడ్డి,కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

## కల్లుగీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్ పరామర్శ

### కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 23

మహబూబబాద్ జిల్లా కేసముద్రం మండలంలో కేజీ కేఎస్ రాష్ట్ర సభ్యులు కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పలయ్య అనంతరం ఉపేంద్ర కుటుంబానికి 75 కేజీల బియ్యం నెలసరి నిత్యావసర వస్తువులు అందజేత కేసముద్రం మండలం అప్పణ పల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కందాల వెంకటయ్య భార్య కందాల ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఉపేంద్ర భర్త వెంకటయ్యను కుమారులు రమేష్ శ్రీకాంత్ కుమార్తెలు సుభద్ర సుగుణ రజితలను పరామర్శించి ఉపేంద్ర పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి 75 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.ఈ సందర్భంగా కేజీ కేఎస్ రాష్ట్ర సభ్యులు కేసముద్రం మండల కేజీ కేఎస్ అధ్యక్షులు

డబ్బులు ఉప్పలయ్య మాట్లాడుతూ ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు..

ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, మోడం రాజు,గంధసిరి బుచ్చి రాములు,మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న,సారయ్య వెంకటమల్లు వెంకన్న సాంబయ్య శ్రీను వెంకటాద్రి యాదగిరి వెంకన్న ప్రభాకర్ సుధాకర్ విజేందర్ అశోక్ హరీష్ ఎస్కే జానీ ఎస్ కే సైదులు తదితరులు పాల్గొన్నారు..

## కార్తీక మాసంలో అన్నదానం ఎంతో విశిష్టమైనది -అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ..



జనసముద్రం న్యూస్ నవంబర్ 23

మహబూబాబాద్ జిల్లా కేంద్రకు వెళ్లే మార్గం కే. వి బి నగర్ లో గల హరిహరక్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాల యంలో ఆలయ నిర్వాహకులు దారం ప్రసాద్ ఆధ్వర్యంలో, ఈ నెల 15నుండి స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారం భం అయింది. శనివారం ఆల య ట్రస్ట్ సభ్యులు, వ్యాపార వేత్త, ఆంధ్రప్రభ రిపోర్టర్ ఇమ్మ డి రాంబాబు, గీతా రాణి దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించి అయ్య ప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప మాలదరించడం జన్మజన్మల పుణ్యమని ఏకాగ్రత మానసిక ప్రశాంతత దైవచింతన పెంచుతుందని చెప్పారు. నిర్వాహకులు మాట్లాడుతూ దారం ప్రసాద్, బిజ్జాల వెంకటరమణ, వల్లపు మధు లు.మాట్లాడుతూ కార్తీక మాసంలో అన్నదానం ఎంతో విశిష్టమైనదని,కీ. శే ఇమ్మడి శ్రీనివాస్ జన్మదినం 24 న పురస్కరించుకొని,రాంబాబు దంపతులు శనివారం మాల ధరించిన సుమారు 600 మం ది అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ పంపిణీ చేయడం,

సహకిరించినందుకు వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని స్వామి వారిని కోరు కుంటున్నామని చెప్పారు. భక్తులు ఎవరైనా అన్నదానం కార్యక్రమం కు సహకారం అందించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఆలయ తాంత్రి పూజారులు రంజిత్ పొట్టి నంబూద్రి,రేగురి శ్రీనివాస్, నిమ్మల శేఖర్, బట్టి కమల్, వీరన్న వేమిశెట్టి రాము నాల్లం శ్రీనివాస్ చింత రజిని, బిజ్జాల వాసు, బిజ్జాల సుధీర్, రాధిక లతో పాటు సీనియర్ స్వాములు, కన్ని గంట కత్తి గధ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## 50 లక్షల సభ్యత్వాల సందర్భంగా సంబరాలు



రాజంపేట, నవంబర్ 23(జనసముద్రం న్యూస్ ) :

రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ లక్ష మంది సభ్యత్వమే లక్ష్యంగా దూసుకుపోతున్నారు.

శనివారం సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో 85 వేలసభ్యత్వాలుపూర్తయినసందర్భంగాతమకార్యాలయం లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలు సుగువాసిని శాలువా, గజమాలతో సత్కరించారు. డాక్టర్ నవీన్ సుగవాసి చేతుల మీదుగా లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వాలు 50 చేస్తామని ఆయన తెలిపారు. 85000 మంది సభ్యత్వం తీసుకున్నందుకు టిడిపి రాజంపేట నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరసు వంచి పాదాభివందనాలు చేస్తున్నానని అన్నారు. గడిచిపోయిన గత అసెంబ్లీ ఎన్నికల్లో 85 వేల కోట్లు వచ్చాయని,నేడు 85000 సభ్యత్వాలు దాటబోతున్నామని ఇందుకు కారణం మనకు ఓటర్లలోను కార్యకర్తలలోను బలం ఉందని తెలియజేశారు. ప్రజల అభిమానమే మన పార్టీ బలమని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన తెలుగుదేశం పార్టీ గెలవబోతోందని తెలియజేసే దానికి నిదర్శనమే ఈ సభ్యత్వాలు అన్నారు. గత ఎన్నికల్లో మనం ఓడిపోవడానికి కారణం ఏమిటో మీకందరికీ తెలుసనిమీరుఅర్థంచేసుకోగలరనిభావిస్తున్నాను అన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నారా లోకేష్ స్ఫూర్తితో జరిగే ఈ సభ్యత్వ కార్యక్రమంలో టిడిపి గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కోటి సభ్యత్వాలు చేయాలనే సంకల్పంతో జరిగిందన్నారు. కేవలం నెల రోజుల లోపల 50 లక్షల సభ్యత్వాలకు చేరుకోబోతున్నామని, మిగతా గడువు లోపల మరో 50 లక్షల సభ్యత్వాలు ప్రజలు చేసుకుంటారని ఏ రాజకీయ పార్టీకి భారతదేశంలో లేనటువంటి స్థాయి టిడిపికి వస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమన్న విషయం ప్రపంచమంతా తెలుసని, కోటి మంది సభ్యులు ఉండే ఏకైక రాజకీయ పార్టీగా టిడిపి అవతరించే ఈ తరుణంలోలక్షమందిసభ్యులనుకలిగిన నియోజకవర్గంగా రాజంపేట మాత్రమే అనే స్థాయి దక్కబోతోందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత సంబావు వెంకటరమణ, డాక్టర్ డి నవీన్ కుమార్, వెంకటేశ్వర్లు నాయుడు, నాగ సుధాకర్ రెడ్డి, కొండయ్య నాయుడు, నరసింహనాయుడు, దగ్గుబాటి రవి, నాగినేని నాగేశ్వరరావు నాయుడు మరియు నియోజకవర్గంలోని అంది మండలాల నుంచి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకుల హాస్టల్ తనిఖీ చేసిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి





నవంబర్ 23(జనసముద్రం న్యూస్ ):

భువనగిరి జిల్లా కేంద్రంలో గురుకుల హాస్టల్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మున్సిపల్ పరిధిలో గురుకుల హాస్టల్ ను బి ఆర్ ఎస్ నాయకుల తో కలిసి సందర్శించినారు విద్యార్థులకు అందుతున్న విద్య భోజనం సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను కోరినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొల్పుల అమరేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులుబిఆర్ స్ పట్టణ మరియు మండల పార్టీ అధ్యక్షులు కిరణ్ జనగాం పాండు మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్ రచ్చ శ్రీనివాస్ రెడ్డి ర్యాకల శ్రీనివాస్ అజీమ్ వుద్దీన్ తాడూరి బిక్షపతి సుర్వంగా సుభాష్ పెంట నితిన్ నాగులు కాలేరు లక్ష్మణ్ ఖాజామ్ నాయిమ్ దర్గాయి గణేష్ మొత్కపల్లి సైదులు గౌటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిస్సా రాష్ట్ర ప్రజాప్రతినిధులు భువనగిరికి గ్రామాలు సందర్శనం





నవంబర్ 23(జనసముద్రం న్యూస్ ):

ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు భువనగిరి మండలంలోని తొక్క పురం గ్రామానికి శనివారం వచ్చారు.

ఈ సందర్భంగా గ్రామంలో మృగత్ పల్లె ప్రకృతి వనాన్ని, పల్లె ప్రకృతి వనాన్ని, నర్సరీల పెంపకం, రెవెన్యూ ప్లాంటేషన్ విధివిధానాలను పరిశీలించారు. వాటి నిర్వహణ,వనరుల లభ్యత, గ్రామపంచాయతీ సిబ్బంది పనులనిర్వహణవిషయాలనుఅడిగితెలుసుకున్నారు.

స్వయం సహాయక బృందాల ఆవశ్యకత నిర్వాహనను అడిగి తెలుసుకున్నారు. టీఎస్ఐఆర్డి జేడి అనిల్ కుమార్, జడ్పీ సీఈఓ ఎన్ శోభారాణి, డిఆర్డిఓ నాగిరెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ సురేష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ దినాకర్, సెర్పు సంస్థ ప్రతినిధులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ నమోదు, సవరణలకు ప్రత్యేక క్యాంపు

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 23)

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండలంలో 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు కొత్త ఓటర్ గా నమోదు చేసుకొనుటకు అలాగే ఓటరు జాబితాలో ఏవైనా చేర్పులు మార్పులు పేర్ల తొలగింపులు సవరణకు రెండు రోజుల ఏర్పాటు చేశారన్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్ గా నమోదు చేయుటకు తొలగింపులు, సవరణలకు ఎన్నికల సంఘం వారు సిఫార్సు చేసిన ఫారం 6, 7 ,8 ఫారాలు క్లెయిమ్లు దరఖాస్తు చేయుటకు ఈరోజు మరియు రేపు నవంబర్ 24 చివరి రోజు కావున ఇల్లంతకుంట మండలంలోని 18 గ్రామాల పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపన్ డేస్ నిర్వహిస్తున్నారని తెలిపారు. సంబంధిత బి ఎల్ ఓ లు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని ఇల్లంతకుంట మండలంలో ఉన్న యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్ మల్లేష్ ఎండి లాల్ శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూమి వివాదంలో వైసిపి, టిడిపి వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణ

జనసముద్రం న్యూస్ నవంబర్ 23 , పల్నాడుజిల్లా.

ఎర్రగొండపాలెంలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఇరువర్గాల ఘర్షణలో వైసీపీకి చెందిన ఈశ్వర్ రెడ్డికి గాయాలయ్యాయి. అతన్ని మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈశ్వర్ రెడ్డి ని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ పరామర్శించారు. భూమి వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగిందని ఈశ్వర్ రెడ్డి తమ్ముడు భాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం మీడియాతో ఈశ్వర్ రెడ్డి తమ్ముడు భాస్కర్ రెడ్డి దాడి గురించి వివరాలు మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నేరాలు-ఘోరాలు ఎక్కువైనాయన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



జనసముద్రం న్యూస్ నవంబర్ 23 : పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి శనివారం బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తొర్రూరు పట్టణ బస్టాండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేయగా, అందుకు వారు సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తామని ప్రకటించినట్లు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు పట్టణం వరంగల్, ఖమ్మం, హైదరాబాద్, సూర్యాపేట, నర్సంపేట, మహబూబాబాద్, జిల్లాలకు ప్రధాన కూడలిగా ఉండి మారుమూల గ్రామాలుతండాలతో తొర్రూరు పట్టణం విస్తరించడంతో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని. జిల్లా స్థాయికి తగ్గట్లుగా తొర్రూర్ డివిజన్ కేంద్రాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వివరించినట్లు ఆ లేఖలోని అంశాలను తెలిపారు.

# యూనిటీ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు







యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.23, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో రాయగిరి పరిధిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసంలో ఫార్మసీ వారోత్సవాల తీమ్ థింక్ హెల్త్ థింక్ ఫార్మసీ ప్రసంగించారు. ఈ వారోత్సవాల సందర్భగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు మరియు క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్,పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత,ఏవో సునీత,రాజీవ్,ఇస్మాయిల్,ప్రియాంక,అమూల్య,సాహితీ, పారిజాత, అమర్నాథ్,నాగరాజ్,అహ్మద్,అనిత,బాలరాజు, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయికి ఎంపికైన అద్వైతను అభినందించిన కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి..

## జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని పిలుపు..



జనసముద్రం (కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 23 ) కరీంనగర్:జాతీయస్థాయికి ఎంపికైన కమటం అద్వైతను కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి శనివారం అభినందించారు. డిసెంబర్ 11నుంచి 17వరకు పంజాబ్ రాష్ట్రంలో లుధియానాలో జరగనున్న స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ టోర్నమెంట్ లో కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గోపాల్ రావుపేటకు చెందిన అక్షర హైస్కూల్లో చదువుతున్నటువంటి కమటం అద్వైత అండర్14 బాలికల విభాగంలో మైనస్ 22బరువు విభాగంలో నేషనల్ కు ఎంపికైనారు. ఎంపిక అయిన విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా సిపి అభిషేక్ మహంతి అద్వైతను అభినందిస్తూ జాతీయస్థాయి టోర్నమెంట్లో బాగా ఆడి జిల్లాకు పేరు తీసుకుకోవాలని సూచించారు. అక్షర స్కూల్ చైర్మన్ మినుకుల మునీందర్,డైరెక్టర్ రాధా,కరీంనగర్ కరాటే జనరల్ సెక్రటరీ డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్,ఇంటర్నేషనల్ జపాన్ బ్లాక్ బెల్ట్ డిప్లమా కోచ్ సుంకే రాజు,తల్లిదండ్రులు కమటంశ్రీనివాస్మమత,అద్వైతకు హర్షం వ్యక్తం చేశారు.

# దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన వోడ్నాల యగ్నేష్



చొప్పదండి(జనసముద్రం న్యూస్): గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామంలోని పోచమ్మ (శీతల దేవి) ఆలయ నిర్మాణానికి చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు వోడ్నాల యగ్నేష్ 20వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మోతే నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ ముద్దం నగేష్, విజయేందర్, దోమకొండ మహేష్, కిషన్, పిట్టల మల్లేశం, ఓడ్నాల వంశీ, కముటం శ్రీనివాస్, ఆముదాల రోహిత్ రెడ్డి, గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 23 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో శనివారం రోజున మహారాష్ట్ర ఎన్నికలలో బిజెపి పార్టీ మరోసారి అధికారం రావడంతో జన్నారం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు టపాకాయలు పేలుచుతూ సంబరాలు జరుపుకున్నారు , శనివారం సాయంత్రం బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు మాట్లాడుతూ బిజెపి పార్టీతోనే మన దేశం అభివృద్ధి చెందుతుందని మహారాష్ట్ర ప్రజలు మరోసారి బిజెపి పార్టీని అధికారంలోకి తేవడం జరిగిందని వారు తెలిపారు...

# తాజ్ పూర్ గ్రామంలో ర్యాకల శ్రీను వాస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



జనసముద్రం న్యూస్ నవంబర్ 23 భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో గ్రామంకు చెందిన ముస్లిం కమ్యూనిటీ చెందిన షేక్ హనీఫ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 5000 రూపాయలు అందజేశారు .డాక్టర్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతు సహాయంగా గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కౌశిక్ కోటకు ట్రబుల్ షూటర్ హరీష్ రావు

**- ఘన స్వాగతానికి ఏర్పాట్లు**
**- వీణవంక జమ్మికుంట ల మీదుగా హుజురాబాద్ కు.. వెళ్ళనున్న హరీష్ రావు**



జనసముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 23 ) హుజురాబాద్: సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి, ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్ రావు ఆదివారం హుజురాబాద్ లో పర్యటించానున్నారు. ఇక్కడికి వస్తున్న హరీష్ రావు కు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ దండు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది.

హరీష్ రావు ఆదివారం ఉదయం హైదరాబాదు నుండి వీణవంకకు చేరుకుంటారు.

అక్కడఅల్పాహారంచేసినఅనంతరం.. సందర్శకులతో మాట్లాడి జమ్మికుంట మీదుగా హుజూరాబాద్ కు చేరుకుంటారు. అక్కడ జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. హరీష్ రావు హుజురాబాద్ కు వస్తున్న నేపథ్యంలో.. పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**రాజకీయ శ్రేణుల్లో ఆసక్తి**

మాజీ మంత్రి హరీష్ రావు హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటించడం పై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తన దూకుడుతో.. అధికార పార్టీని గడగడలాడిస్తున్న కౌశిక్.. సొంత నియోజకవర్గమైన హుజురాబాద్ లో ఆయన పర్యటిస్తుండడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై.. ప్రజల్లో స్పష్టమైన వ్యతిరేకత కనిపిస్తున్న నేపథ్యంలో.. హరీష్ రావు పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. బి ఆర్ ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్, హరీష్ రావు, కౌశిక్ రెడ్డిలతోపాటు.. టిఆర్ఎస్ అధినాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతినిత్యం విమర్శల వర్షం కురిపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, అవినీతి జరుగుతోందని, పాలన గాడికి వదిలేసిందని తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శిస్తున్నారు. మహబూబ్నగర్ జిల్లాలో ఫార్మసీకి భూముల కేటాయింపు వ్యవహారం, హైదరాబాదులో హైడ్రా వ్యవహారం తదితర అంశాలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయిన విషయం తెలిసిందే. అలాగే హైదరాబాదులోనూ కౌశిక్ రెడ్డి తన గలాన్ని బలంగా వినిపిస్తున్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ భవన్లో జరిగిన పలు ప్రెస్మీట్లలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై ప్రశ్నించారు. కోర్టుకు కూడా వెళ్లారు. అలాగే మంత్రుల అవినీతిపై ప్రశ్నిస్తున్నారు. కౌశిక్ కూడా కేటీఆర్ హరీష్ రావుల తర్వాత అదే పద్ధతిలో ప్రభుత్వంపై ముఖ్యమంత్రిపై మాటల, విమర్శల తూటాలు ఎక్కు పెడుతున్నారు. పార్టీ శ్రేణులను ఆకర్షిస్తున్నారు. అలాగే స్థానిక పార్టీ శ్రేణుల్లోనూ కౌశిక్ ఎప్పటికప్పుడు ఉత్సాహాన్ని నింపుతూ.. ప్రజలతో మమేకం అవుతూ ముందుకు వెళ్తున్నారు. ఇది ఏమైనా ట్రబుల్ షూటర్ హరీష్ రావు హుజూరాబాద్ నియోజకవర్గం లో పర్యటిస్తుండడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం కావడమే కాక.. ఆయన పర్యటన నేపథ్యంలో గులాబీ పార్టీలోనూ ఉత్సాహం జోష్ నెలకొన్నాయి.

# ఒకే ఎన్నిక అంటున్న బీజేపీ ఒకే కులానికి ఒప్పుకుంటారా..?

**- రాజ్యాంగాన్ని మార్చే మోదీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి**
**- కెవిపిఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు పిలుపు**






యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.23, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరిలోని సుందరయ్య భవన్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా స్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి.స్కైలాబ్ బాబు పాల్గొని మాట్లాడుతూ దేశంలో నేడు బిజెపి ప్రభుత్వం వనేషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తుందని,దేశ ప్రజల సమైక్యతకు కావలసింది వన్ క్యాస్ట్ వన్ నేషన్ అని,భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని,రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్నవైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి కులం,మతం, భాషా,ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ప్రాచీన మనువాద సంస్కృతి సైదాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు,కుతంత్రాలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగ రక్షణ కోసం సామాజిక శక్తులుఐక్యం కావాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటుందని చెప్పారు. భారత రాజ్యాంగం భారతీయులందరికీఅర్థమయ్యేరోజురావాలన్నారు. కేవలం న్యాయ శాస్త్ర విద్యార్థులు న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం అర్థం కావడం ద్వారా దేశ ప్రజలందరూ మత చాందస,మూఢవిశ్వాసాల మాటున ఉన్నారని చెప్పారు. మత రాజ్యాలన్నీ చీకటి రాజ్యాలు అయితే భారత రాజ్యాంగం సర్వసత్తాక గణతంత్ర సామ్యవాద సోషలిస్టు భావాలను సంతరించుకుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్,బిజెపి అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు ఆవేదన వెలిబుచ్చారు. మోడీ బిజెపి పాలనలో ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులుగా మారాయని ప్రశ్నించిన దబోల్కర్,ఫన్సారే,కల్బుర్గి,గౌరీ లంకేష్ లాంటి మేధావులను హత్య చేశారని,ఇటీవల ప్రొఫెసర్ జి ఎన్ సాయి బాబా మరణానికి కూడా బీజేపీ ప్రభుత్వమే కారణమని అన్నారు. మతాన్ని, దేవుని రాజకీయాలతో మిలితం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బిజెపి,ఎంఐఎం వంటి మతోన్మాద పార్టీలు పబ్బం తమ గడుపుకుంటున్నాయని తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకుపాల్పడుతున్నాయని విమర్శించారు. దేశ సమైక్యత సమగ్రతల కోసం లౌకిక విలువల కోసం నేటి యువతరం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్నప్రజాస్వామ్యం, ఫెడరలిజం,సామాజిక న్యాయం, లౌకికత్వం నాలుగు మూల స్తంభాలను దేశ ప్రజలందరూ ఐక్యంగా కాపాడుకోవాలని అన్నారు. ప్రస్తుత దేశానికి మతోన్మాద గండం పొంచి ఉందని రాజ్యసభ స్థానాలలో రిజర్వేషన్ల తో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు. ఎస్సీలలో క్రిమిలేయర్ పెట్టాలనే వాదనను ఆయన తిప్పికొట్టాలని,దేశభక్తి అంటే శ్రమను గౌరవించడమే అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగ యొక్క ఉన్నత్యాన్ని పెంపొందించాలని వారు పిలుపునిచ్చారు. కెవిపిఎస్ రాష్ట్రఉపాధ్యక్షులుపాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. ఎస్సీ లకు చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ఉపాధి కల్పించాలన్నారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఉపాధి చూపాలన్నారు. దళిత అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆరు మండలాల్లో కొనసాగుతున్న భూమి లేని దళితులందరికీ మూడెకరాల భూమిని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రానున్న కాలంలో కుల వివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా కుల నిర్మూలన కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని ఈ ఉద్యమాలలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండమడుగు నర్సింహ,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్పంగి స్వామి పాల్గొని మాట్లాడగా ఇంకా ప్రజాసంఘాల నాయకులు మాటూరి బాలరాజు,లావుడియా రాజు,దయ్యాల నర్సింహ,ఈర్లపల్లి ముత్యాలు,పల్లెర్ల అంజయ్య,కొండమడుగు నాగమణి,సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సందేల రాజేష్,జిల్లా ఆఫీస్ బేవర్స్ దుబ్బ లింగం,గ్యారా అశోక్,పాపగళ్ళ లింగస్వామి, నెలిగొండ కిషోర్,నాయకులు మద్దూరి ఐలయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్,వడ్డేపల్లి యాదగిరి,కోట కృష్ణ,కొంపెల్లి గంగయ్య,కంజర్ల అశోక్,జంగంపల్లి ఐలయ్య,మందకిర,ఎటెల్లి నర్సింహ,పోలేపాక గణేష్, వెంకటస్వామి,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

## భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది



జనసముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 23 ) మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో బీజేపీ/ ఎన్ డి ఏ ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ గారు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్ని ఇచ్చిన మహారాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మన తెలంగాణా ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డి తిరిగి ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడం జరిగింది కాంగ్రెస్ 420 హామీలు ఎవరు నమ్మలేదు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పి బీజేపీ /ఎన్డీఏ కి పట్టం కట్టారు రానున్న రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీనీ నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ ,కోరే రవీందర్ , పల్లపు రవి ,కైలాష్ కోటి గణేష్, కొలకాని రాజు, మోతే స్వామి, ఇటికాల స్వరూప ,తూడి రవిచంద్ర రెడ్డి, మోడెం రాజు, రావుల శ్రీనివాస్ ,గిరవేణి విజేందర్, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్ ,గర్రెపల్లి నిరుపా రాణి, శివర్తి అఖిల్ ,పొన్నగంటి రవికుమార్ ,పుల్లూరి ప్రశాంత్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్ ,వేముల జగన్, శ్రీవర్తి ప్రవీణ్ ,కేశ స్వరూప ,ముకుంద సుధాకర్ ,విజిగిరి రవీందర్, కొండపర్తి ప్రవీణ్ ,కన్నెబోయిన బద్రి, మంతిని అశోక్ ,మాదాడి సమిరెడ్డి, ఆవంచ వెంకటేష్ , యాంసాని సమ్మయ్య, వీణవంక శివ, బొజ్జ శరత్ ,రాంపల్లి రజిత, పుట్ట తిరుమల, చింతల శోభ, పుట్ట రాణి, నేదురి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు....

# సర్కారు పాఠశాలకు చీరలే పరదాలా?. కానరాని విద్యాధికారులు, అధికారులు.



**మహేశ్వరం, నవంబర్ 23, జనసముద్రం న్యూస్ :** పాఠశాలలను ఎంతో పవిత్రంగా భావిస్తుంటాం. కానీ మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో సర్కారు పాఠశాల ముందు దర్జాగా ఒక తారు కట్టి బట్టలను ఆరవేసిన దృశ్యం వచ్చిపోయే ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది. మహేశ్వరం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు, తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం కు వెళ్లే ప్రధాన రహదారిలో సర్కారు పాఠశాల ముందు బట్టలు ఆరేసి దర్జాగా చేతులు దులుపుకుంటున్నారు. ఈ సంఘటన మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద చోటు చేసుకుంది. ప్రభుత్వ పాఠశాలల వద్ద ఇలాంటి దృశ్యాలు లేకుండా చూడాలని స్థానికులు వాపోతున్నారు.

ప్రధానరహదారిపైబట్టలనుఆరవేస్తేమండలవిద్యాధికారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరు పట్టించుకోకపోవడం లేదని పలువురు నిరసన వ్యక్త పరుస్తున్నారు. సంబంధితఅధికారులుపట్టించుకోనిఇటువంటిసంఘటనలుపునరావృతంకాకుండాచూడాలనిప్రజలు కోరుతున్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## చొప్పదండి పట్టణంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

### స్వేరోస్ ఫిట్ ఇండియా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన నాయకులు



చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండిలో పట్టణంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను స్వేరోస్ ఫిట్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించి కేక్ కట్ చేసిన నాయకులు. ఈ వేడుకల్లో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల విద్యా విధానంలో పెను మార్పులను తీసుకువచ్చారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించారని పేర్కొన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని ప్రతిజ్ఞ దినంగా జరుపుకుంటామని వారు చెప్పారు. ఉద్యోగంలో రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఆయన పోలీస్ పదవి కాలంలోనే అత్యున్నత సేవలకు రాష్ట్రపతి పోలీస్ మెడల్ ని అందుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి అరవింద్, స్వేరోస్ పట్టణ అధ్యక్షులు కొత్తూరి శ్రవణ్, ఇరుగురాళ్ళ రమేష్, మాచర్ల రోహిత్, తడగొండ ప్రవీణ్ కుమార్, కనకం శ్రీను, తాండ్ర లూకా, కళ్లేపల్లి రిషి, స్వేరోస్ ఫిట్ ఇండియా సభ్యులు పాల్గొన్నారు.

## నూతన డ్రైనేజీ అభివృద్ధి పనులు ప్రారంభించిన

### కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు.



మల్కాజ్గిరి నవంబర్ 23: ప్రతినిధి నేరడమేట్‌డివిజన్‌లోయాప్రాల్ పరిధిలోని చిన్న కందిగూడ లో డ్రైనేజీ వ్యవస్థ తో బాధపడుతున్న విషయం ను స్థానిక ప్రజలు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకుపోగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వ నిధులతో చిన్న కంది గూడలో సుమారు రూ. 20 లక్షల నిధులను సాంక్షన్ చేయించారు. శనివారం నేరేడ్ మెట్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా స్థానికులు డ్రైనేజీ వ్యవస్థ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి చొరవ తో డ్రైనేజీ కి ఫండ్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలో స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే, వెంటనే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, కుట్టి శ్రీనివాస్ యాదవ్, కె చెన్నారెడ్డి, గోకుల్, మహేష్, లింగం, ఎం మహేందర్ కుమార్, కే ప్రవీణ్ కుమార్, కే రామ్ కుమార్, డి అనిల్ కుమార్, ఎం రాజేష్, జె రాజశేఖర్, పి వెంకటేష్, కె సురేందర్, పి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ గురించి తవ్వకాలు మొదలుపెడితే పక్కనే ఉన్న ఇండ్లకు

### సంబంధించిన పునాదులు కదులుతున్నాయి



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 23: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జె. కె కాలనీ వడ్డెర బస్తీలో మంజూరైన బాక్స్ డ్రైన్ పనులు సరైన ప్రణాళిక లేకుండా అధికారులు మ్యాప్ చేశారని, దీనివల్ల చిన్న ఇండ్లు అంటే 50 గజాల రేకుల ఇండ్లకు నష్టం జరుగుతుందని, బాక్స్ డ్రైన్ గురించి తవ్వకాలు మొదలుపెడితే పక్కనే ఉన్న ఇండ్లకు సంబంధించిన పునాథులు కూలిపోయే అవకాశం ఉన్నదని ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరడం జరిగింది. అధికారులతో కలిసి బాక్స్ డ్రైన్ నిర్మించే స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఇండ్లకు నష్టం జరిగేలా బాక్స్ డ్రైన్ నిర్మించడం కుదరదని, నాలాలు ఆక్రమించుకొని బహుళ అంతస్తులు నిర్మించుకున్న వారిని ఉపేక్షించిన అధికారులు, మరి 50 గజాల స్థలంలో ఇండ్లు కట్టుకున్న పేద ప్రజలకు అన్యాయం చేయడం సమంజసం కాదని, ప్రజలకు నష్టం జరిగే ఏ ఒక్క పనికి కూడా నా సహకారం ఉండదని అన్నారు, ప్రత్యామ్నాయ మార్గం నుండి బాక్స్ డ్రైన్ నిర్మించే విధంగా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఏ.ఈ. సత్యాలక్ష్మి, సీనియర్ నాయకుడు బద్దం పరశురామ్ రెడ్డి, చందు, శేఖర్ గౌడ్, పేపేర్ సీను, సాయి గౌడ్, వడ్డెర రాజు తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన

### - జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య.



మెదక్ జిల్లా ప్రతినిధి కొల్చారం, నవంబర్ 23, జనసముద్రంన్యూస్ : కొల్చారంగ్రామపంచాయతీలకు ఆదాయ వనరులను పెంపొందించే విధంగా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య అన్నారు .కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పర్యటనలో భాగంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందించే పోషక పదార్థాల వల్ల కలిగే లాభాలను గురించి పిల్లలతో ముచ్చటించారు గ్రామపంచాయతీ సంబంధించిన రికార్డులను పరిశీలించి, గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక ,వన నర్సరీలను సందర్శించి మొక్కల పెంపకంపై పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, ఫీల్డ్ అసిస్టెంట్ పోచయ్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులను పెంపొందించే విధంగా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని గ్రామాలలో ప్లాస్టిక్ వాడకం తగ్గించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు .స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ వంశీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పెళ్లికి చేయూతనిచ్చిన పి.వి.శ్యామ్ సుందర్ రావు



యాదాద్రిభువనగిరి జిల్లా నవంబర్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణానికి చెందిన మిట్టకంటి రాణ – బుచ్చిరెడ్డిల ఏకైక పుత్రిక సుప్రియ రెడ్డి వివాహానికి పిఆర్ ఫౌండేషన్ అధినేత పి.వి.శ్యామ్ సుందర్ రావు 30,000/– వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్ కుమార్,వేంపటి సుదర్శన్,దేవరుప్పల శ్రీధర్,పొట్ట మహేష్,పొట్ట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి జాన్ ఆర్థిక సహాయం



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 23: ప్రతినిధి ఇటీవల పక్షవాతంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్న జర్నలిస్ట్ జాన్ కు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ దంపతులు అండగా నిలిచారు. జాన్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు తమ వంతు సహాయంగా రూ.15000 వేల రూపాయలను ఆర్థిక సాయం అందచేసారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింగరావు మరియు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎన్ ఆర్గానిక్స్ యజమాన్యం సౌజన్యంతో సేవా

### కార్యక్రమం – మెగా ఆరోగ్య శిబిరం





యాదాద్రిభువనగిరిజిల్లా,నవంబర్.23,భువనగిరినియోజకవర్గం ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఎంఎస్ఎన్ ఆర్గానిక్స్ యాజమాన్యం సౌజన్యంతో సేవా కార్యక్రమం – మేఘా ఆరోగ్య శిబిరం సంజీవయ్య కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,బీబీనగర్ పి ఎస్ హెచ్ ఓ ప్రభాకర్ రెడ్డి,ఎస్సై రమేష్,మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,సంజీవయ్య కాలనీ అధ్యక్షులు పొట్ట నరసింహ,మాజీ అధ్యక్షుడు బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్ కుమార్,పంజాల సదానంద్ గౌడ్,యూత్ కాంగ్రెస్ ఉప్పలంచి శ్రీకాంత్,ఎంఎస్ఎన్ ఆర్గానిక్స్ యాజమాన్య సిబ్బంది,వైద్య సిబ్బంది,ఎస్సీ సంఘం నాయకులు,బీబీనగర్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో జోరుగాఅక్రమ ఇసుక రవాణా.

### పలువురి పై కేసు నమోదు.







జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 23 నవంబర్ కరీంనగర్ జిల్లాలోని ప్రముఖ వ్యాపార కేంద్రం జమ్మికుంట లో జోరుగా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతూనే ఉంది. దీంతో అప్రమత్తమైన జమ్మికుంట (టౌన్) పెట్రోలింగ్ సిబ్బంది ఏఎస్ఐ దామోదర్ మరియు హెడ్ కానిస్టేబుల్ సంపత్ లు కలిసి ఉదయం వేళ పెట్రోలింగ్ చేయుచుండగా జమ్మికుంట నందు గల కూరగాయల మార్కెట్ దగ్గరకు వచ్చేసరికి రెండు ఇసుక ట్రాక్టర్లు రవాణా చేయగా వాటి యొక్క పేపర్లు చెక్ చేయగా పేపర్లు లేనందున అక్రమంగా రవాణా చేస్తున్నారని గుర్తించి 1.అడగానీ యాదగిరి, 2.గరిగంటి రాజు (విలాసాగర్) లపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. వరంగంటి రవి తెలిపారు.

## రెడ్యాల గ్రామం ఆశ్రమ హై స్కూల్ ను పరిశీలిస్తున్న,

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 23 మహబూబాబాద్ జిల్లా మహబూబబాద్ మండలం లో రెడ్యాల గ్రామం ఆశ్రమ హై స్కూల్ ను పరిశీలిస్తున్న,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఈ సందర్భంగా హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టడీ రూమ్స్, టాయిలెట్స్, తదితర పరిసరాలను పరిశీలించారు, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని వార్డెన్ మోహన్ ఆదేశించారు, విద్యార్థులతో కలిసి మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు, విద్య ఆహారం ఇతర సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆంటీబయాటిక్స్ ను వాడరాదు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.23, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని స్థానిక వైష్ణవి జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ఎం.మనోహర్ హాజరై మాట్లాడుతూ అర్హత ఉన్న వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ప్రజలు యాంటీబయాటిక్స్ ను వాడరాదని,ప్రస్తుత జీవన విధానంలో యాంటీబయోటిక్స్ వాడకం ఎక్కువ అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ప్రజలు ఎలాంటి యాంటి బయోటిక్స్ వాడరాదన్నారు.ఇలా వాడటం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని తెలిపారు.అనంతరం వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి,విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య సిబ్బంది డాక్టర్ అర్జున్,హెచ్ఈఓ మల్లికార్జున్,కళాశాల ప్రిన్సిపల్ మధిరమల్లేశంఅధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## చేప పిల్లలు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.23, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో 2024 – 25 సంవత్సరానికి గాను చేప పిల్లలు పంపిణీ చేయాలని కోరుతూ జిల్లా మత్స్యశాఖ సహకార సంఘాల చైర్మన్ పాశం సంజయ్ బాబు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు.చేప పిల్లల సరఫరా కోసం జిల్లాలో టెండర్ వేయడం జరిగిందని, జిల్లాలో మొత్తం ఒక కోటి 50 లక్షల చేప పిల్లలు పంపిణీ కోసం టెండర్ వేశామని తెలిపారు.
కేవలం రూ.70 లక్షలకు మాత్రమే టెండర్ ఖరారు చేశామన్నారు.

## ఈ-కామర్స్ వేర్ హౌస్ లలో ఉద్యోగ అవకాశాలు



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్.23 మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కే.ఎల్ టెక్నికల్ సర్వీసెస్, హైదరాబాదు వారి ద్వారా ఈ– కామర్స్ వేర్హౌసులలో( మేడ్చల్ దగ్గర ఈ కామర్స్ గిడ్డంగులు)లలో ప్యాకింగ్, నిల్వ చేయడము, లోడ్ చేయడము మరియు అన్లోడ్ వంటి ఉద్యోగాలలో పనిచేయుటకు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఇంగ్లీషు భాష పరిజ్ఞానం కలిగి స్త్రీ పురుష అర్హత కలిగిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను అందించుటకుగాను తేదీ 26.11 2024 మంగళవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి రజిత పేర్కొన్నారు.
అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 26.11.2024 న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయం, రూం. నెం.25 రెండవ అంతస్థు లో జరుగు జాబ్ మేళాకు తమ రెజ్యూమ్, ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలు విద్యార్హత కాపీలు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతోహాజరైఈఅవకాశాన్నిసద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## మాలల సింహగర్జన బహిరంగ సభ జయప్రదం చేయండి



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, నవంబర్ 23: డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభ కోసం బోనకల్ మండల కేంద్రంలో గల సాయిబాబా కళ్యాణ మండపం నందు రేపు ఉదయం 11 గంటలకు మాల మహానాడు మండల సన్నాక సమావేశం ఏర్పాటు చేసినట్లు మాల మహానాడు మండల కన్వీనర్ బందెల ముత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికే ప్రమాదానికి దారితీస్తుందని, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి లో భాగంగా మాలలందరూ ఐక్యంగా పోరాడి డిసెంబర్ 1న హైదరాబాదులో తలపెట్టిన మాలల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయుటకు, మండల పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఒక్క మాల కుటుంబీకులు సన్నద్ధం చేయుటకు, ఈ సన్నాక సమావేశానికి హాజరుకావాలని ఈ సందర్భంగా తెలిపారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన గ్రంథాలయ నూతన చైర్మన్ అవేస్ చిస్తీ



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.23, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని నూతనంగా నియామకమైన అనంతరం మొదటిసారి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ సందర్శించారు.గ్రంథాలయంలోని పాఠకులతో గ్రంథాలయంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట భువనగిరి మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,నాయకులు ఎండి.మజాహర్ తదితరులు ఉన్నారు.

## భువనగిరిలో బిజెపి శ్రేణులు సంబరాలు




యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.23, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలుపంచారు.రానున్న రోజుల్లో అన్ని రాష్ట్రాల్లోనూ బిజెపియే అధికారం చేపట్టబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయాదశరథ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram